Reg. No 1118. విడిపత్రిక అణ్ణన్నర.

చందా వివరాలు
ఆదివారం వారపత్రిక

సంవత్సర చందా	రు 9-12-0—	అర్ధసంవత్సరం చందా	రు 5-0-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 36-0-0	సంవత్సరానికి	రు 28-0-0
అర్ధసంవత్సరం	18-8-0	ఆరుమాసాలకు	14-8-0
నెలకు	3-4-0	నెలకు	2-8-0

ఆంధ్రపత్రిక

315962

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS MONDAY, 8-5-1944 No 32

గాంధీజీ త్వరలోనే ఒకప్రకటనచేయవచ్చును

గాంధీజీ విడుదల కారణం

అమెరికా మహిళామణి క్లేర్ నిశితవిమర్శ

'వెంటనే పండిట్ నెహ్రూనుకూడా విడిపించాలి

వాషింగ్‌టన్, మే 6:

గాంధీజీ విడుదలవార్తని వెండెల్ విల్కీ-పార్టీ సభ్యురాలు క్లేర్ బూత్‌లూస్ ఇలా వ్యాఖ్యానించింది. "ఈ వార్తను రెండు విధాల అర్థంజేసుకోవచ్చును. గాంధీజీస్థితి చావుబ్రతుకులలోకి వచ్చి వుండవచ్చును. లేదా భారతప్రజల స్వాతంత్ర్యోద్యమంతో బ్రిటిషధికారులు సమాధానపడడానికి అంగీకరించి వుంటారు.

"గాంధీజీతో పాటుగా, పండిట్ నెహ్రూను కూడా ప్రభుత్వం విడుదల చేసిందంటే, నన్యయుగోదయమైనట్లే ఎంచవచ్చును. భారత ప్రజాసాయకులకు, బ్రిటిషు ప్రభుత్వానికి సామరస్యం కుదురవచ్చును. వచ్చే వెలలో, ఏ సంగతీ రూఢిగా తెలుస్తుంది. గాంధీజీ విడుదలకు కారణం బ్రిటిషుప్రభుత్వం సద్భావమే కావచ్చునని ఆశిస్తున్నాను."

'వివేకోదయం ఐనందుకు సంతోషం'

వాషింగుటను, మే 6:

ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వానికి వివేకోదయమైనందుకు సంతోషంగా వున్నదని గాంధీజీ విడుదలవార్తపై అమెరికా శాసనసభ్యుడు సెల్లార్ వ్యాఖ్యానించెను. 'ఇండియాలో బ్రిటిషువారు దుష్పరిపాలనను నేను ఖండించినట్లే గాంధీజీ ఖండించాడు. దానికి జైలులో పెట్టడమా? ప్రభుత్వవిధానం పరివర్తనం చెందడానికి ఇదే ఆరంభం అనుకుంటాను. పండిట్ నెహ్రూనుకూడా ప్రభుత్వం విడిపిస్తుందని ఆశిస్తున్నాను. నెహ్రూను జైలులోంచి ఆస్వాల్డ్ మాస్లీని వదిలివేస్తారా?" అని ఆయన ప్రశ్నించేను.

'సామ్రాజ్యానికి ఇది సిగ్గుచేటు'

"గాంధీజీ నిర్బంధం సామ్రాజ్యానికి సిగ్గుచేటని సర్వదా నా విశ్వాసం. అసలాయనను అరెస్టుచేయడమే జరిగివుండకూడదు. యెన్నడో ఆయనను పిలిచి సామ్రాజ్య నిర్వహణంలో పాల్గొనవలసిందని బ్రిటిషు ప్రభుత్వం కోరివుండవలసింది." అని అమెరికా సెనెట్ సభ్యుడు లాంజెర్ ప్రకటించెను.

'ఇండియాసంగతులు మాకు తెలియనిస్తేగదా!'

గాంధీజీ విడుదలపై 'న్యూయార్క్ టైమ్స్'లో ఇలా వ్రాశారు: "దీనిపై ఏ సంగతీ అనలేడానికి, మాకు ఇండియాను గురించిన సందర్భములు తెలియవాయెను! ఇండియా ఆఫీసు వారు కాంగ్రెస్ పార్టీ సమాచారాలపై సెన్సార్ విధించిరి! నిజంగా ఇండియాసంగతులు మేము తెలుసుకోవలెనని అనుకున్నన్ని సంగతులు తెలుసుకోలేక పోతున్నాము. చరిత్రలో గాంధీజీని పరస్పర విరుద్ధవాదిగా వర్ణిస్తారు."

గాంధీజీ విడుదలవల్ల భారతీయ వైమనస్యానికి గల ఒక ముఖ్యకారణం తొలగిపోయిందని 'బర్మింగ్‌హాం గెజెట్' అభిప్రాయపడుతున్నది తన భార్య, కార్యదర్శి మహాదేవదేశాయిగారలు చనిపోయిన ఆ ఆగాఖాన్ మందిరంలోనే వుండి, మరణించిన ఆత్మీయుల సంగతి మనస్సును బాధించకుండా, గాంధీజీ నేడు విడుదలై పొందగల మానసిక పరిణామంవల్ల, ఆయన దేహస్థితి అభివృద్ధి చెందవచ్చునని 'యార్క్‌షైర్ పోస్ట్' వ్యాఖ్యానించింది.

'రాజకీయ ఖైదీలందరిని విడిపించవలెను'

కరాచీ, మే 6:

"ఒక త్వరలో రాజకీయ నిర్బంధితులందరినీ విడుదల చేస్తారని ఆశిస్తాము. గాంధీజీ ఆరోగ్యం పొందగానే, వేవల్ సంప్రదింపులు ఆరంభిస్తాడని విశ్వసిస్తున్నాము" అని డెయిలీ గెజెట్-గాంధీజీ విడుదలపై వ్యాఖ్యానించింది.

అమృతసరు, మే 6:

నగరంలో వర్తకులు దుకాణాలు మూసివేశారు. పూళ్లో అందరు కలిసి ఊరేగింపు చేసి, గాంధీజీ ఆరోగ్యాభివృద్ధికై ప్రార్థనలు చేశారు.

సరోజినిదేవి పూనా చేరింది

పూనా, మే 7:

కుమారి పద్మజను వెంట బెట్టుకుని, శ్రీమతి సరోజినిదేవి నేడు ఉదయం పూనా వచ్చింది. రైలు దిగీ దిగంగానే 'పర్ణకుటి'కి వెళ్లింది.

'సరిహద్దు గాంధీని కూడా విడిపించవలెను'

కరాచి, మే 6:

గాంధీజీని విడిపించారు గనక సరిహద్దు గాంధీ గఫ్ఫార్ ఖాన్ గారిని కూడా విడిపించవలసిందని ఒక ప్రముఖ స్థానిక కాంగ్రెస్‌వాది ప్రకటించెను.

'అసలాయనను అరెస్టుచేసి వుండరాదు- మాలవ్యాజీ'

అలహాబాదు, మే 6:

గాంధీజీ విడుదలవార్త విని పండిత మాలవ్యా ఇట్లనెను: "గాంధీజీ విడుదలతో నాకు పెద్ద భారం తొలగినట్లయింది అసలాయనను అరెస్టు చేసి వుండకూడదు. చాలా అన్యాయం జరిగింది. కడకు నేడా అన్యాయం తొలగింది. ఇతరులను గూడా ప్రభుత్వం విడిపించవలెను. కాంగ్రెసువాదులందరినీ విడిచిపెట్టి, జాతీయ ప్రభుత్వ స్థాపనను సాధ్యంచేయవలెను"

గాంధీజీకి మాలవ్యాజీ ఇలా ఒక తంతి కొట్టాడు: "కోట్లకొలది ప్రజలప్రార్థనలను మన్నించి, భగవంతుడు నిన్ను కారాగార విముక్తుని జేసెను. నీకు నూరేండ్ల ఆయువిచ్చి, భారతమాతకు, ప్రజాకోటికీ నీవు సేవచేయగలిగేటట్లు పరమేశ్వరుడు అనుగ్రహించుగాక!"

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ బొంబయి ప్రయాణం

అలహాబాదు, మే 6:

మహాత్మాగాంధి విడుదల వార్త విని, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ బొంబయికి ప్రయాణమై వెళ్లింది.

న్యూఢిల్లీ రాజకీయవర్గాల నమ్మకము

వ్రతంచెడినా ఫలం దక్కలేదని వైస్రాయి కార్యవర్గ విచారం!

జిన్నా 'కోతిపనులు'కూడా గాంధీజీ విడుదలకు కారణమైనవా?

(స్వకీయ లేఖిని)

న్యూఢిల్లీ, మే 6:

గాంధీజీవిడుదల న్యూఢిల్లీకి, లండన్‌కూ నేరుగా జరిగిన సంప్రదింపుల మూలాన జరిగిందని, వైస్రాయి, ఆయనకార్యవర్గ సభ్యులు న్యూఢిల్లీలో లేనందున అనుకోడానికి అవకాశం కలిగింది. వైస్రాయి కార్యవర్గంలోని భారతీయులకు ఇది చాల అసంతృప్తిని కలిగించినట్టున్నది వీరి అసంతృప్తికి కారణం గాంధీజీ విడుదల కాదు. వారితో సంప్రదించకుండానే విడుదల జరిగిందనీ ఆఖరుకు విడుదల ప్రస్తావన మాట మాత్రం కూడా తమతో అనలేదని వారి ఆగ్రహం.

కార్యవర్గసభ్యుల విచారం

పూర్వం 1942 లో గాంధీజీ అరెస్టుకు వారు తెలిపిన అంగీకారాన్ని దరిమిలాన 1943 లో గాంధీజీ నిరశనవ్రత సమయంలో ఆయన విడుదలకు వారు వెలిబుచ్చిన వ్యతిరేకాన్నీ ప్రపంచంలో నాలుగు మూలలకు తెలిసేటట్లు అధికారులు రేడియో ద్వారా ప్రచారం చేశారు. కాని నేడు గాంధీజీ తీరా విడుదలయ్యేటప్పుడు మాత్రం, ఆ ఘనత వారికి దక్కకుండా చేశారు.

యుద్ధమంత్రివర్గ నిర్ణయం

కొలదిరోజుల క్రితం ఆనుకున్నట్లే, బ్రిటిష్ యుద్ధమంత్రివర్గమే గాంధీజీ విడుదలను ఆజ్ఞాపించింది. అయితే వేవెల్ కోరికపైనే యుద్ధమంత్రివర్గం ఆవిధంగా నిర్ణయించింది. ఇంగ్లండులో ఆస్వాల్డ్ మాస్లీని అనారోగ్యకారణంవల్ల విడిపించారు గనక అదేకారణం చూపుచూపి గాంధీజీని విడిపించక పోవడానికి వీలుకాదని అనిపించి వుంటుంది. న్యూఢిల్లీలోని పరిపాలకవర్గ ప్రముఖులకు ఈవిడుదల గిట్టలేదు. ఈ వారంలో ఎప్పుడు గాంధీజీ ప్రస్తావన వచ్చినా, వారు చిరాకుపడేవారు. కాని వారి అభిప్రాయాన్ని లండన్ త్రోసి రాజన్నట్లున్నది మొత్తాన గాంధీజీ విడుదల కేవలం ఆకస్మికం కాదు.

(2-వ పేజీ చూడుడు)

మహాత్ముడు చాలా అలసియున్నాడు

పరామర్శకులకు డాక్టర్ నాయర్ సలహా

గాంధీజీ స్థితిలో మార్పులేదని వైద్య ప్రకటన

పూనా, మే 7:—"గాంధీజీ స్థితి యథాప్రకారంగానే వుంది." అని గాంధీజీ ఆరోగ్యం గురించి డాక్టరు సుశీలనాయర్ గావించిన ప్రకటన తెల్పుచున్నది. "నిన్న పగటివేళ చాలా అలసినట్లుండిరి. రాత్రి మాత్రం కొంత విశ్రాంతి వుండెను. రక్తపుపోటు మారుతూ వుంది. ప్రస్తుత పరిస్థితుల ననుసరించి, సాయంత్రం రెండు-మూడు గంటలమధ్య అయిదు-ఆరు గంటల మధ్య మాత్రమే వారిని చూచుటకు అవకాశము పరిమితి చేయవలసి వచ్చినది. పరామర్శకులు తమ దర్శన కాలమును ఎంత తక్కువ చేస్తే అంతగతోడ్పడిన వారగుదురు. ఒకేసారి కొద్ది నిమిషముల కంటె ఎక్కువ కాలము, మాట్లాడినా, లేక ఎవరైనా, మాట్లాడు తుంటే వింటున్నా వారికి అలసట కలుగుతుంది." అ. ప్రె.

డాక్టర్ బి. సి. రాయ్ ప్రకటన

హైదరాబాద్ (సింధ్)

గాంధీజీనివిడుదలచేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పి, "ఇక గాంధీజీ కోలుకోగలడని ఆశిస్తాము" అని నేడిక్కడికి హెల్తు సర్వేకమిటీలోవచ్చిన డాక్టర్ బి. సి. రాయ్‌గారు, కొందరు స్నేహితులు గాంధీజీ ఆరోగ్యాన్నిగూర్చి వేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిచ్చారు.

బొంబాయి ప్రభుత్వం వారు చేసిన ఏర్పాటు మూలాన మహాత్మునికి అత్యవసరంగా కావలసివచ్చిన ఒక ఔషధం కలకత్తానుంచి బుధవారంనాడు వచ్చిందనీ, తిరిగి ఆరోగ్యం పొందడానికి నెట్టుకొరాగలశక్తిల్వ గాంధీజీకి కలదనీ డాక్టర్ రాయ్‌గారు చెప్పారు.

"గాంధీజీ విడుదలైనందువల్ల, ఇక ఈ దేశపు 'దేహస్థితి' కూడా బాగుపడవచ్చును" అని చెప్పి వారు ప్రసంగం ముగించారు.

"ఆందోళనకు అగత్యంలేదు"

సర్ సప్రూగారికి థాకర్సీ తంతివార్త

అలహాబాదు, మే 7:

సర్ తేజ్ బహదూర్ సప్రూగారు మహాత్మా గాంధికి యిచ్చిన తంతివార్తకు థాకర్సీ నతి యీక్రింది సమాధానం పంపించింది.

"నీరసంగా వున్నప్పటికీ, గాంధీజీ ఉల్లాసంగానే వున్నారు. ఆందోళన చెందకలసిన కారణం ఇప్పుడు కనిపించడం లేదు."

సర్ సప్రూగారు పంపిన తంతివార్త ఇది: "దయచేసి మీ ఆరోగ్యం ఎలా వున్నదీ తంతివార్తద్వారా తెలియజేయండి. పరిపూర్ణ ఆరోగ్యం చేకూరేవరకూ ఏ విధమైన పనీ చేయకద్దు. మీ పునరారోగ్యం కోసం మే మందరం ప్రార్థిస్తున్నాము."

సర్ సప్రూ ప్రకటన

అలహాబాద్, మే 6:

మహాత్మా గాంధి విడుదలకు ఆనందాన్ని ప్రకటిస్తూ సర్ తేజ్ బహదూర్ సప్రూ గారొక ప్రకటన చేశారు.

ఆరోగ్యాన్ని పొందడమే నా ప్రథమ కర్తవ్యం

మహాత్ముడు మిత్రులకు తెలిపిన విషయం

ఆరోగ్యం చేకూరగలదని గాంధిజీ విశ్వాసం

పూనా, మే 6:

"పునరారోగ్యాన్ని పొందడమే నా ప్రథమకర్తవ్యం"అని మహాత్ముడు విడుదల యనంతరం తనను చూడవచ్చినవారికి తెలియజేశాడు. గడియారం ఉదయం 8 గంటలు కొట్టేటరికి ఆగాఖాను భవనం చుట్టూవున్న పోలీసు పహరా తొలగించబడింది. ఆ భవనంలోవున్న కాంగ్రెసు డిటెన్యూలు విడుదలకావడమే ఇందుకు కారణం.

"పర్ణకుటి"కి రాగానే గాంధిజీకి మిత్రులు, బంధువులు అత్యంత ఆదరభావంతో స్వాగతం చెప్పారు. "పర్ణకుటి"లో ఎక్కువరోజులు వుండే ఉద్దేశం మహాత్ముడికి లేదు. వైద్యులు ప్రయాణం చేయవచ్చునని ధైర్యంచెప్పగానే, ఆయన బొంబాయికి ప్రయాణమై వెళ్లుతాడు. విడుదల చేశారనే వార్తవల్లా, "పర్ణకుటి"కి చేసిన ప్రయాణంవల్లా గాంధిజీకి రక్తపుపోటు కొంచం హెచ్చింది. 'పర్ణకుటి'కి వచ్చిన తర్వాత డాక్టర్ మెహతాగారు గాంధిజీకి వళ్లుపట్టారు మహాత్ముడు ఒకగ్లాసెడు నారింజపండ్ల రసం తాగాడు. పునరారోగ్యాన్ని పొందడానికి మహాత్మునికి ఒకపక్షంరోజులపట్టవచ్చునని తెలుస్తున్నది. 'పర్ణకుటి' మొదటి అంతస్తులో గాంధిజీ ఇప్పుడు విశ్రాంతి పుచ్చుకుంటున్నాడు.

ఠక్కర్ బాబా రాగానే గాంధిజీ ఆయనతో ఘనోక్తులు విసర్జడం మొదలు పెట్టాడు. కస్తూరిబా స్మారకనిధి వసూళ్లు ఏవిధంగా జరుగుతున్నదీ తెలియజేయవలసిందనికూడా బాపుజీ ఠక్కర్ బాబాను అడిగాడు. మహాత్ముని 75-వ జన్మదినోత్సవంనాటికి 75 లక్షలరూపాయలు వసూలుచేసి ఇవ్వాలని వున్నట్లు ఠక్కర్ బాబా తెలుపగానే మహాత్ముడు పక్కున నవ్వాడు.

థాకర్సీతంతి విలేకర్లు అదేపనిగా వచ్చి గాంధిజీని బాధపెట్టకుండా "పర్ణకుటి" ద్వారాలన్నిటినీ మూయించి వేసింది. గాంధిజీని చూడ దలుచుకున్నవారు ఉదయం, సాయంత్రం మాత్రమే నిర్ణీతవేళలలో రావలసివుంటుందట.

గాంధిజీ ధైర్యం

ఠక్కర్ బాబా, ఆర్. డి. బిర్లా, ప్రాణలాల్ దేవకరణ్ నాంజీ (బొంబాయి వ్యాపార మండలి అధ్యక్షుడు) బి. ఎల్. మెహతాగారలు మహాత్మాగాంధిని ఈరోజు చూశారు. చూడవచ్చే వారెవరూ గాంధిజీతో మాట్లాడకూడదు.

డాక్టర్ గిల్డర్‌గారు ఈసాయంత్రం బొంబాయి వెళ్లారు. సోమవారం నాటికి తిరిగి పూనావస్తారు. ఈరోజు పర్ణకుటికి

2 పేజీ చూడుడు

మహాత్ముని తొలిపలుకు

హరిజనోద్ధరణకు విరాళాలకు విజ్ఞప్తి

పూనా, మే 6:

ఈ సాయంత్రం జరిగిన ప్రార్థన సమయాన్ని అవకాశంగా తీసుకుని అనేకమంది స్త్రీలు, పురుషులు, బాల బాలికలు మహాత్మా గాంధిని చూడడానికి వచ్చారు.

ప్రార్థనలు పూర్తి అయిన తర్వాత, మహాత్ముడు హరిజనోద్ధరణకు విరివిగా విరాళాలు ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేశాడు. డబ్బు బాగా వసూలైంది:

సుర్మాలోయపై శత్రు విమానదాడి

అస్సాం ప్రభుత్వ ప్రకటన

అస్తినష్టం, ప్రమాదాలు స్వల్పమే

షిల్లాంగ్, మే 8:

సుర్మాలోయ ఆగ్నేయ భాగంపై జపాను విమానాలు ఏప్రిల్ 25 వ తేదీన బాంబులు వేసినవని అస్సాంప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. ఈ లోయలో మిలిటరీ లక్ష్యాలేమీలేవనీ ప్రజల ఆస్తికి బహు స్వల్పనష్టం మాత్రం సంభవించినదనీ కూడా ఈప్రకటనలో వున్నది. కొన్ని గుడిసెలు తగులబడిపోయినట్లు. తేయాకు తోటలు నష్టపడినది. స్వల్పంగా ప్రమాదాలు సంభవించినవి. ప్రజల మనోనిబ్బరం చెక్కుచెదరలేదు.

శ్రీ సురేశ్ వైద్యా

యుద్ధప్రతికూలవాదుల అపీలు కోర్టులో హాజరగును

లండన్, మే 6:

యూనిఫారము వేసికొని, పెరేడుకు వెళ్లనందుకు కాంట్రబరీ సైనిక న్యాయస్థానమువారిచే 98 రోజులు చెరసాల శిక్ష విధింపబడియుండినభారతపత్రికారచయిత శ్రీసురేశ్ వైద్యాగారు రాబోవు వారము లండనులో యుద్ధప్రతికూలవాదుల అపీలు సంస్థ యెదుట హాజరుకానున్నాడు.

వైద్యాగారు గత జనవరిలో పశ్చిమ లండను కోర్టులో హాజరయ్యెను. పెరేడు సమయమున గైర్ హాజరైనందుకు గాను డిటెయిను చేయవలసినదని కోర్టువారు ఉత్తరువు చేసియుండిరి. అప్పు డాయన కోర్టువారితో యిట్లు చెప్పెను: —

'నేను భారతదేశ పౌరుడనగుటచేతను, బుద్ధిపూర్వకముగా బ్రిటిష్ పౌరసత్వమును అంగీకరించిన వాడను కాకపోవుటచేతను సైనికునిగా చేర్చుకొను నోటీసును నేను త్రిప్పిపంపితి. కనుక బ్రిటిషు ప్రభుత్వమువారు యుద్ధప్రయత్నములో నన్ను బలవంతముగా చేర్చినయెడల అందు కంగీకరించుట నా విధియని తలపము."

సైనిక న్యాయస్థాన విచారణలో స్టీఫెను మజ్జేగారు వైద్యాగారి పక్షమున వాదించుచు, ఆతని యుద్ధప్రతికూలవాదిగా పరిగణించి పై కోర్టుకు అపీలుచేయవలసిన శిక్షనొసంగవలసినదని కోరెను. అపీలు విచారణకువచ్చునప్పుడు ఫెన్నర్ బ్రాక్ వే, రెగినాల్డు పారెన్సనో, (పార్లమెంటు సభ్యుడు) ప్రొఫెసర్ గంగూలీ గారలు వైద్యాగారి పక్షమున వాదించుచు తెలియుచున్నది.

జర్మనీ ఏజంట్లకు మరణదండన

లండను, మే 6:

నేడు మరి 4 గురు జర్మను ఏజంట్లను ఇటలీ రంగంలో కనిపెట్టి కాల్చివేశారు. ఇదివర కొకరిని ఇలాగే కాల్చేశారు.

రుమేనియాపై మిత్రనిమానచాదులు

మిత్రరాజ్య భారీబాంబర్ విమానాలు బుఖారెస్టుకు వాయవ్యంగా వున్న బరు వైన్యోస్థానాలపై దాడులు జరిపినవని ఇటలీలోని మిత్రరాజ్య కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

స్వతంత్ర పోలెండ్‌నే స్టాలిన్ కోరుచున్నాడు

పోలిష్ మతగురువు విశ్వాసము

మాస్కో, మే 6: పోలిష్ మతగురువు ఫాదర్ వార్లిమన్‌స్కీ తిరిగి మార్షల్ స్టాలిన్‌తో రెండుగంటల పర్యంతం ముచ్చటించారు. సమాలోచన అనంతరము ఈ క్రింది ప్రకటనను గావించిరి. "నే నాశించిన వాని కన్న ఎంతో ఎక్కువ సంతృప్తికరముగనున్నవి. ఈరెండవసమాలోచన ఫలితములు రోమన్ కాథలిక్‌చర్చి అనిన మార్షల్ స్టాలిన్‌కు గొప్ప మిత్రభావంగలదు అని భవిష్యత్తుసంఘటనలు బుజువు చేయగలవు. మున్ముందు జరుగనున్న దురాక్రమణల నెదుర్కొనగల స్వతంత్ర, బలీయమైన, ప్రజాయత్త పోలెండ్‌నే మార్షల్ స్టాలిన్ వాస్తవముగ వాంఛించుచుండెను. ఇక మతవ్యవహారమున, మన పితామహా, ప్రపితామహుల మతమెద్దియో అదియె పోలిష్ ప్రజలమతము. ఈ విషయమున ఎట్టి దురాక్రమణమునూ" మార్షల్ స్టాలిన్ వహింపడు.

ఈ యుద్ధమునందు సోవియట్ ప్రజ సాధించిన విజయముల కొనియాడుచు, రష్యన్‌లు అద్భుతమైన వారని నుడివిరి.

పోప్-స్టాలిన్ సంధి?

మాస్కో, మే 6:

రష్యాలో పోలండు క్రైస్తవ మతగురువు స్టానిస్లాస్ స్టాలిన్‌తో రెండు పర్యాయాలు జరిపిన సంప్రదింపులను బట్టి చూడగా, రష్యాకు పోలండు కేగాక, రష్యాకు పోప్ సంస్థానానికి మధ్య సామరస్యం కుదిరే సూచన లున్నవని తెలుస్తున్నది.

నాజీ నాయకుని రాజీనామా

లండను, మే 6: డెన్మార్క్‌లోని నాజీ నాయకుడు డాక్టర్ ఫ్రిట్జ్ క్లాసన్, రాజీనామా నిచ్చెననీ, ఇకముందు వ్యవహారములు ప్రముఖుల సంఘంచే నిర్వహింపబడుననీ డేనిష్ రేడియో ప్రకటిస్తున్నది. (రాయిటర్.)

భారతవైద్యకళాశాలకు అమెరికాలో విరాళాలు

10 లక్షల డాలర్లు వసూలుచేయుటకు

డాక్టర్ ఇడాస్కుడర్ కృషి

అమ్మల్లీ, మే 5:

భారతదేశములో జన్మించిన మెడికల్ మిషనరీ డాక్టర్ ఇడా స్కుడర్‌ను గురించి ఇచటి సిటిజన్ పత్రిక ఈ క్రింది విశేషములను ప్రకటించినది. మద్రాస్ సమీపంలో ఈమె స్థాపించిన వైద్యకళాశాల ప్రమాణమును కేంద్రప్రభుత్వ సూచనల ననుసరించి హెచ్చించుటకుగాను 10 లక్షల డాలరులను వసూలుచేయుట కీమె అమెరికా వచ్చినదని ఈ పత్రిక ప్రకటించుచున్నది.

ఈవైద్య కళాశాల, దక్షిణ ఇండియాలోని వేలూరులో ఉంది. స్థాపన చరిత్ర డాక్టర్ స్కుడర్ బాల్యమునాటినుండి ప్రారంభమని చెప్పవచ్చును. విద్యాభ్యాసము కొరకు తలిదండ్రులు ఆమె 10 ఏట అమెరికాకు పంపిరి. తాను కేరలము ఒక వైద్య ప్రచారకుని సేవకుని తనయగనె తిరిగి తన జన్మభూమికిపోరాదను దృఢనిశ్చయమును గావించుకొని అమెరికాలో విద్యాభ్యాసమును గావించెను. వెల్లోర్ కళాశాలలో చేరనున్న సమయమున కుటుంబములో నెవరికో అస్వస్థతగ నున్నదని ఇంటినుండి పిలుపువచ్చెను.

తిరిగి, వైద్యవిద్య నభ్యసించుటకై, అమెరికాకు వచ్చెను. తనతండ్రి ప్రవృత్తి ననుసరించరాదని ఈమె యభీష్టము విద్యాభ్యాసము పూర్తియగుటయె తడవుగ, ఈమె భారతదేశమునకు వెళ్లి ఒక వైద్యశాలను స్థాపించి భారతప్రజానీకమునకు వైద్యసహాయముచేయ సంకల్పించుకొనెను. ఆనాటి వైద్యశాలయే నేడు వేలూరులో మహిళల వైద్యకళాశాలయైనది.

ఇప్పుడామెకు 72 సంవత్సరముల వయస్సు. భారతదేశములో తాను స్థాపించిన వైద్యకళాశాల నిర్విఘ్నముగా నడచుట కవసరమగు ధనమును వసూలు చేయుట కిపుడే అమెరికా వచ్చినది.

ఈమె ఏర్పాటుచేసిన చికిత్సాలయమున ప్రతిఏటా 50,000 మంది రోగులు చికిత్సనందుచున్నారు. అంతియేగాక సంచార చికిత్సాలయము నొక దానిని ఏర్పరచి తద్వారా 15,000 మంది కుష్ఠురోగులకు చికిత్స చేయబడుచున్నది. బీదలకువుచితముగనే చికిత్స జరుగుచున్నది. డబ్బు చెల్లించగల వారికైనా ఫీజు ఒక అణాకు తక్కువగనే వుంటున్నది.

(అ. యు. వా. ప్ర. సంస్థ)

రష్యాలోని అమెరికన్ రాయబారి

వాషింగ్‌టన్, మే 6: సమాలోచనల జరుపు నిమిత్తం రష్యాలోని అమెరికను రాయబారి అవిరల్ హారిమన్ నేటిరాత్రి ఇక్కడకు వచ్చిరి. గత వారం ఉత్తరాఫ్రికాలో వీరు ఎడ్వర్డు స్టెటినస్ (జూనియర్) ను కలుసుకొనిరి. రాయిటర్

విమానదాడిలో శిశుజననములు

చైనా వైద్యశాలలో ప్రత్యేక ఏర్పాటులు

కలకత్తా, (ట్రిపాద్వారా)

విమానదాడి జరుగుచున్నకాలంలో శిశుజననం చాలా చిరాకు కలిగించే విషయం, కాని చుంగ్‌కింగ్‌లోని మెథడిస్టు యూనియన్ ఆసుపత్రివారు విమానదాడి జరుగు సమయాల్లో సైతం ప్రసవము సుఖంగా జరుగుటకు అద్భుతమైన ఏర్పాట్లుచేసినారు. భూమిలోపల, 50 అడుగుల లోతున స్థాపనైన ఆసుపత్రిలో ప్రత్యేకంగ ప్రసవములకు అనుగుణముగ నుండునట్లు ఒక గదిని నిర్మించారు. గత ఏప్రిల్ 18-వ తేదీన జపాన్ విమానములు ఆపట్నంపై దాడి జరుపుతూ వుండగా లిన్ హెంగ్‌కు ఒక మగశిశువు కలిగినాడు. తల్లీ పిల్లవాడు సుఖంగా వున్నారు. లిన్ వయస్సు 24 సంవత్సరాలు. ఈమె చైనా బ్యాంకులో నౌకరి. పిల్లవాడు షుమారు ఆరుపౌనల బరువున్నాడు. (సై. వా. సంస్థ)

నాజీరక్షణ శ్రేణులు

మార్షల్ రామెల్ అభిప్రాయం

లండన్, మే 6:

మధ్యధరాకోస్తాదళములు పరిశీలించి వచ్చిన పిదప మార్షల్ రామెల్ తనసేనాదళ కేవిధంగా ఉపన్యసించెనని జర్మన్ వార్తాసంస్థ తెలుపుతూవుంది. "శత్రువు త్వరలోనే దండయాత్ర సాగింపవచ్చునని మనమూహింపవలయును. ఆ సందర్భంలో వారికనేకవిస్మయ జనకములగు సంఘటనలు జరుగవచ్చును. కోస్తారంగమున కీలఆకాశ ఛత్రములద్వారా దిగు సైనికులకు ముఖ్యముగ ఇట్టివి జరుగవలవు. చేతులలందలి రక్షణ ఏర్పాటులు నేను తనిఖీ చేసినప్పుడు, రక్షణ ఏర్పాటులన్నియు కొత్త పద్ధతుల మీద జరిగియుండెనని స్పష్టపడినవి.

(రాయిటర్.)

హెూమ్యోపతిక్
గ్లాబ్యూల్సు
భారత్ హెూమ్యో ఫార్మశీ
పోస్టుబాక్సు-88. లక్నో

నోటీసులు

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తా॥

వేలంగిగ్రామములోని తుమ్మలపల్లి మాణిక్యంబోర్డు మాధ్యమిక పాఠశాల తాలూకు గర్మాదాయపు ఆస్తి యగు 11-28½ సెంట్లు పల్లపుభూమియొక్క కౌలు, భూమిని కౌలు దారునకు ఒప్పగించిపెట్టిన తేదీలగాయతు 5 సంవత్సరములవరకు కౌలుహక్కును తి 25-5-44 వ తేదిని, పగలు 3 గంటలకు తిరుపతిపురం గ్రామములోని రామాలయం వద్ద, నిదానపోలు లోకలుఫండు ఆసిస్టెంటు యింజనీరుగారిచే బహిరంగపు వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచినవారు, వేలంపరతులు నిదానపోలు లోకలుఫండు ఆసిస్టెంటు యింజనీరుగారివద్ద తెలుసుకొనవచ్చును.

(సం.) గ్రంథి వెంకటరెడ్డి,
అగ్రహారములు,
పశ్చి॥ గో॥ జిల్లాబోర్డు, ఏలూరు.

నోటీసు

ఇందుమూలముగా సకలమైన జనులు ఎరుగ ఈ దిగువ సంతతి యుచేసిన నేను తెలియపర్చునది ఏమనగా:—తూర్పు గోదావరి జిల్లా అమలాపురం గ్రామ కాపురస్తులు Doctor P. V. S. Somayajulu గారి కుమార్తె Advocate పోమారి విశ్వనాథం B.A.B.L. గారి Draft ప్రకారం 1-10-1943 వ తారీఖున నా స్వదస్తూరిని వర will వ్రాసి దస్తూరీ కూడా వేసి సాక్షిద్వారా మినహాగా వుంచి తిరిగివచ్చిన తర్వాత సాక్షి సంతకములు చేయించుకుని పరిహాస్యముగా నా జీవితములో Sealed cover లో District Registrar Office లో పంపుటకు ఏర్పరచుకుని సదరు పోమారి విశ్వనాథం B. A. B. L. గారివద్ద పంచివచ్చినాను. సదరు Advocate గారిని స్వయంగానున్నూ పెద్దమనుషుల చేతనున్నూ ఎన్నిసార్లు అడిగి అడిగించినను యిస్తానని చెప్పుకూ నా will యివ్వక నా చుమార్డు వెంకటరామయ్యకు అక్రమపు లాభమును సంపాదించిపెట్టుటకు ప్రయత్నించుచూ అనిచెప్పి నాపైన సివిల్‌కోర్టులో దావా చేయించ ప్రయత్నించుచున్నారు. ఇట్టి చర్యలు నన్ను బయిందింగు పెయ్యుటకు, కాబట్టి సదరు 1-10-1943 వ తారీఖున నాచే వ్రాయబడి సాక్షి సంతకములులేని వీలునామా రద్దుపర్చుచున్నాను.

Iyyenky Venkata Subba Rao,
కాకినాడ పట్నం, 26—4—1944.

ఉచిత సలహా

పండిత ఐ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ తాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి, జీవత్వమునకు ఉపయోగించుకు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తేపాలపెట్టై 278,
ఎగ్మూరు :: మద్రాసు.

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3 నెలలకు సం॥ నకు 2%
4 „ „ 2¼%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలయ్యర్,
కార్యదర్శి.

గొప్పరకం గడియారాలు

మాస్టర్ అండ్ లేడీ వాచీలు ఇక్కడ కొనుగోలు చేయుడి. 3 సంవత్సరాల గ్యారంటీ. గ్రామఫోను రికార్డులు సంవత్సరపు రేటు రికార్డులు జనగణమన రూ. 14-8. తెలుగు రికార్డు రూ 16-8 శ్రీలక్ష్మి రూ 18 కొల్లు పల్లు రూ 22. బ్యాటరీలు రూ 25. కుట్టుమిషను రూ 30. గోల్డులోలు 10వరకు రూ 35. తెలుగు రికార్డు రూ 38. పోస్టేజి అ 10 పరు. వి 2 గడియారాలకై వ్రాయండి. ఇండియాలో ఎక్కడికైనా కమీషను పంపబడును.

H. DAVID & Co,
(A. M.) Post Box No, 11424,
Calcutta,

ట్రక్ శత్రువుకు నిరుపయోగమైంది

పసిఫిక్‌రంగ యుద్ధ గమనం

న్యూగినీ, మే 7:

బ్రిటిషు న్యూగినీలో పీవాక్-హున్నా తీరంలో పిక్‌నిక్ పాడవుపావున్న శత్రు స్థావరాలపై దాడులు జరిగినవని జనరల్ మెక్ ఆర్థర్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. మూనాంనీలోని శత్రుభవనాలు నాశనం చేయబడెను.

ట్రక్ దాడుల ఫలితం

పసిఫిక్‌లో ట్రక్ ఆశ్రయం జపాను వారికి పెరల్‌హార్బర్‌తో పోల్చదగినది. మిత్రదాడుల ఫలితంగా "ట్రక్" శత్రువుకు సంపూర్తిగా నిరుపయోగమై పోయిందని అమెరికన్ నౌకాశాఖ ప్రతినిధి ప్రకటిస్తున్నాడు.

కెరోలైన దీవులలోని శత్రు ఆశ్రయాలపై అమెరికను విమానాలు మే 4 తేదీన రెండు సార్లు దాడులు జరిపినవి. పోనాపే పట్టణంపై పెద్ద మంటలు లేచినవి. మార్షల్ దీవులలో శత్రుస్థానాలపైన కూడా దాడులు జరిగినవని అడ్మిరల్ నిమిట్స్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

హాలెండియా సమీపంలో జపాను సైనికులు మిత్రసైనికులకు తమంతట తామే బైదీలుగా చిక్కిపోతున్నారని సైరతి పసిఫిక్‌నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

సెబాస్టపోల్‌పై పునః విజృంభణ

లండను, మే 6:

సెబాస్టపోల్ మీద రష్యనులు తిరిగి గొప్పగా బలప్రయోగం చేస్తూ విజృంభించిరని జర్మన్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

రుమేనియాలో, తదితర రంగములలో శత్రువులపై పెద్దదెబ్బ తీయడానికి సోవియట్ బలములు సంసిద్ధమవుతున్నవి. గత పక్షం రోజులుగా నిస్తబ్ధతలో లగి, సంచలనం వుంటున్నది. శత్రుస్థావరములపై విధ్వంసకచర్యలు జరుగుతున్నవి.

ఆంజియోతీరంలో కొన్ని సంఘర్షణలు

లండను, మే 6:

ఆంజియో తీరంలో మధ్యభాగంలో ఒక చోట మిత్రరాజ్య బలములు దెబ్బతీసి తమ స్థావరమును కొంచెం పదిల పరచుకున్నవి. జర్మనులు గట్టిగా ఎదురు దెబ్బ తీసినారు గాని మరలింపబడిరి.

పంచమ సైన్యరంగం వుండే ప్రాంతం వెనుకభాగంలో జర్మనులు ఇనాన్ని ఖాళీ చేయిస్తున్నారు. పాంపైరు మార్షస్ ప్రాంతంలో లాకులు ఊడదీసి, వరదలు రప్పించినందున ఈ పని చేయవలసి వచ్చింది. ఈ వరదలద్వారా మిత్రరాజ్య సైన్యరహదారులను ఆటంకపరచవలెనని శత్రుసంకల్పం.

చైనాలో జపాన్ సేనల విజృంభణ

అంతరార్థ మేమి?

చుంకింగు, మే 6:

పసిఫిక్‌లో ఎలాగూ పరాజయాలు తప్పవు కాబట్టి హోనాన్ రైలుమార్గాలను తమ కధీనంచుకొని, మలయాతో సమాదానికి గురికాగల ఇతర ప్రాంతాలతో తమ రాకపోక సౌకర్యాలను భద్రం చేసుకోవాలని జపానువారు తాపత్రయపడుతున్నట్లు చైనా మిలిటరీ ప్రతినిధి ప్రకటిస్తున్నారు. చెంగ్‌చౌకు పశ్చిమంగా 70 మైళ్లలో వున్న లోయాంగ్‌ను జపాను సేనలు చేరినట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ కార్మికసభ

బ్రిటిషు ప్రభుత్వ వైఖరి వివరణ

ఫిలడెల్ఫియా, మే 6: అంతర్జాతీయ కార్మిక సభకు బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధి సర్ ఫ్రెడరిక్ పెథిక్ లారెన్స్ గారు అక్కరాజ్యాల విచారణోప సంఘంయెదుట బ్రిటిషు వైఖరిని స్పష్టీకరించుచు యిట్లు చెప్పిరి:

"ప్రధానదేశమగు రష్యాదేశముయొక్క ప్రతినిధి లేకుండా యుద్ధానంతరం అక్కరాజ్యాల పరిపాలనా విధానమును నిర్ణయించు తీర్మానమును గావించుటకు మా దేశము అంగీకరింపదు. పనివారల, యజమానుల యుక్తి ప్రాయములను తెలుసుకోడానికి ఈ సమావేశము మంచి అవకాశము నిచ్చినది. యిట్టి తీర్మానములకు బద్ధులుగాక చర్చలందు పాల్గొనుటకు మే మిష్టపడుచున్నాము.

కోహిమాగ్రామంలో బ్రిటిషుటాంకుల ప్రవేశం

పెద్దపెట్టున మిత్రసేనల ముట్టడి: శత్రుసేనల అతిస్వల్ప ప్రతిఘటన

అనేకశత్రుస్థానాలు ధ్వంసం చేయబడినవి

కొహిమారంగం, మే 4:

జపాన్ సేనల ఆక్రమణకింద వున్న కోహిమాప్రాంతంపై బ్రిటిషుసేనలు పెద్ద పెట్టున దాడి ఈనాదయం ప్రారంభించినవని అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి డి. ఆర్. మంకేకర్ వ్రాస్తున్నాడు. ఈ దాడిలో పాల్గొన్న బ్రిటిషుటాంకులు నాగగ్రామమైన కోహిమాలోకి చొచ్చుకుపోయినవనికూడా ఇతని ప్రకటనవల్ల తెలుస్తున్నది. మంకేకర్ ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నాడు. "ఈ నాగగ్రామం కోహిమా ఇప్పటికి అనేకవారాలనుంచీ శత్రుసేనల హస్తగతమైవుంది. మిత్రసేనల డైవ్ బాంబర్ విమానాలు, ఫిరంగులు, మోర్టార్లు శత్రుస్థానాలను నుగ్గునుగ్గు చేసినవి. విమానదాడులన, ఫిరంగి కాల్పులను ఆధారంగా పెట్టుకుని బ్రిటిషుటాంకులు శత్రుస్థానాలపైకి పురోగమించినవి.

కోహిమా ప్రాంతమంతా సముద్రమట్టానికి 5000 అడుగుల ఎత్తున వుంటుంది. ఈ ప్రాంతమంతా స్పష్టంగా కనిపించేటట్లుగా ఒక కొండమీద చెట్టుకింద కూచుని పరిస్థితి పరిశీలించ గలిగాను. బ్రిటిషుసేనలు ముట్టడిసాగించి చొచ్చుకుపోతున్నప్పటికి జపానుసేనలు కదలలేదు. మెదలలేదు. మొత్తంమీద ఈపరిస్థితి కొంత ఆశ్చర్యం కలిగించినమాట నిజమే. బ్రిటిషుసేనలు తమ సర్వశక్తినీ ప్రదర్శించినవి. అనేకదిశలగా బ్రిటిషుటాంకులు జపాన్ స్థానాలలోకి చొచ్చుకుపోయినవి. బ్రిటిషువిమానాలు ఫిరంగులు, మోర్టార్లు విజృంభించి కాల్పులు సాగిస్తుంటే, శత్రుసేనలు మరఫిరంగి కాల్పులను మాత్రం జరిపినవి. నాపక్కనే ఆరుగురు నాగజాతి సైనికులు బల్లెములను భుజాలపై ధరించి వున్నారు. మొలలచుట్టూ ఏన్నో చిన్న చిన్న కత్తులు సైతం వేళ్లాడుతున్నవి. మిత్రసేనలు సాగించిన ఫిరంగి కాల్పుల ఫలితంగానే కోహిమాలో అనేక స్థానాల నుంచి పొగలు బయలుదేరినవి. ఈ స్థానాలలో జిల్లాకమిషనర్ బంగళా కూడా ఒకటి. కమిషనర్ బంగళాలో మందు గుండు గిడ్డంగి పేలిపోయింది. ఈ ప్రాంతంలోని జపాన్ దక్షిణ స్థానాల విధ్వంసనంలో అంతిమదశ ప్రారంభమైందన్నమాట. పరిసర సమీపంలోని కొండప్రక్కతో మ్మిది శత్రుస్థానాలు, జైలు కొండప్రక్క మరికొన్ని శత్రుస్థానాలు ధ్వంసమైనవి.

బ్రిటిషుటాంకులు కోహిమాకు దక్షిణంగా ఇంఫాల్ రస్తాపైచేరినవనీ, కొత్త రస్తామీద శత్రువులు ఏర్పాటుచేసిన అడ్డంకులను నాశనం చేసివేస్తున్నారనీ యుద్ధరంగంనుంచి వచ్చిన కొత్త వార్తలు తెలియజేస్తున్నవి. ఇక్కడ యుద్ధం కనీసం ఇంకా 2 రోజులు పడుతుందని అంచనా.

ఆగ్నేయఆసియా కార్యాలయ ప్రకటన

కోహిమారంగంలో అనేక ప్రధాన స్థానాలనుంచి జపానుసేనలను మిత్రదళాలు తరిమివేయగలిగినవనీ, మిత్రరాజ్యవిమానాలు భూతలదళాలకు బాగా సహాయపడుతున్నవనీ ఆగ్నేయఆసియాసైనిక కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది. ఈప్రకటన తెలుపుచున్న మరికొన్ని విశేషాలు ఇవి. అనేకమంది జపాను సైనికులు హతులైనారు. మిత్రసేనల పురోగమనం సాగిపోతున్నది. ఇంఫాల్‌కు ఉత్తరంగా భారతీయసైనికులు కాంగ్లాటోంపీకి తూర్పుగా శత్రువుకు విశేషనష్టాలను కలిగించారు. బిషన్‌పూరు సమీపంలో శత్రుసేనలతో మిత్రసేనలు ఇప్పటికీ తలపడుతూనే వున్నవి. మధ్య బర్మాలో నాల్గు జపాన్ విమానాలు నాశనం కావడం 12 దెబ్బతినడం జరిగింది. మిత్రసేనల స్థానాలపై దాడి జరపడానికి రాగా శత్రు విమానాలు నష్టపడినవి.

మొగాంగ్ లోయలో చైనాసేనలు లాభ్రానదిపై జపాన్‌రక్షణలను భేదించి ఇంకంగ్‌టాంగ్‌కు దక్షిణంగా పురోగమిస్తున్నది. టియాంగ్ జపీ అనే స్థానం ఇప్పటికీ జపాన్ వారి ఆక్రమణకిందనే వున్నది.

అరకాన్‌రంగంలో మాంగ్డూ బుథిడాంగ్ రస్తాకు దక్షిణంగా మిత్రసేనలు కొత్తగా కొండప్రాంతాలను ఆక్రమించినవి.

కోహిమాప్రాంతమే ప్రధాన యుద్ధరంగం

ఆగ్నేయ ఆసియా కార్యాలయంలో పనిచేస్తున్న అసోసియేటెడు ప్రెస్ విలేఖరి జాన్ జాకబు కాంజీ నుంచి ఇలా వ్రాస్తున్నాడు:

"బర్మా అంతటికీ ప్రధాన యుద్ధరంగం కోహిమా అనే చెప్పాలి. ఇక్కడ మిత్రసేనలు జపానుసేనలను తరిమివేస్తున్నవి. మిత్రసేనలు తమ ప్రక్కను లక్ష్యాలను చేరినవనే చెప్పాలి. యుద్ధం సంతృప్తికరంగానే సాగుతున్నట్లు వార్తలు వస్తున్నవి. మిత్రసేనలు భారీఫిరంగులను సైతం ఉపయోగిస్తున్నవి.

ఇంఫాల్ ప్రాంతంలో మార్చి 10 వ తేదీ తర్వాత 5,700 మంది జపాన్ సైనికులు హతులైనారు. శత్రుసేనల వ్యూహం తారుమారై పోవడానికి బహుశా ఈ నష్టమే కారణమై వుంటుంది. జపాన్‌వారు అదనపు సేనలు తెస్తున్న కొత్త సూచన లేవీ కనిపించడంలేదు. ప్రతిచోటా శత్రువు దెబ్బతింటున్నాడు. బిషన్‌పూర్-సిల్చార్ రస్తామీద వున్న "సస్పెన్షన్ బ్రిడ్జి" మీద శత్రుసేనలు ఒకదాడి జరిపి, తీవ్రంగా నష్టపడడం సంభవించింది.

ఖిడా, కొంగాంగ్ అనే జపాన్ విమానాశ్రయాలపై అమెరికన్ విమానాలు దాడిజరపడానికి వెళ్లినప్పుడు, 8 శత్రువిమానాలు ఎదుర్కున్నవి. మూడు శత్రువిమానాలు నాశనం కావడం, రెండు నష్టపడడం జరిగింది.

ఉత్తరబర్మాలో ఇంకాంగ్‌టాంగ్‌ను పట్టుకున్న చైనాసేనలు హెూలాన్‌నదిపైకి వస్తున్న ఇతర చైనాసేనల పార్శ్వంతో కలసినవి. మోగాంగ్ లోయకు తూర్పుగావున్న కొరి అనే గ్రామం చైనాసేనల వశమైంది. కొరిని చైనావారు ఆక్రమించుకోవడం ఇది రెండవసారి. ఈగ్రామంలో 20 మంది జపాన్ సైనికులు హతులైనారు.

గాంధీజీ ప్రకటన

16 వ పేజీ తరువాయి

ప్రభుత్వవిధానంలో మార్పు?

గాంధీజీ దుదల ప్రభుత్వవిధానంలో పరివర్తన సూచకమని ఇక్కడి కాంగ్రెస్ వర్గములలో విశ్వసిస్తున్నారు. ఈపరివర్తనంద్వారా సద్భావం, పరస్పరవిశ్వాసం కలుగవచ్చునని 'హిందూస్థాన్ టైమ్స్' ఆశించింది.

గాంధీజీ యథాప్రకారం రాజకీయ జీవనాన్ని ఆరంభించగలస్థితిని పొందగానే, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుల విడుదలకై కృషిజేస్తాడని ఇక్కడివారు అనుకుంటున్నారు.

గాంధీజీని విడుదలచేయడం ద్వారా వేవెల్ సమాధానానికి సూచన జేసెననీ, ఇక గాంధీజీ దీనిపై సముచితంగా చర్య గైకొనవలసివున్నదనీ అధికార వర్గములలో అభిప్రాయపడుతున్నారు. గాంధీజీ సవ్యమైన పద్ధతిలో వ్యవహారానికి దిగినా త్వరలోనే కేంద్రంలో, రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడగలవని అంటున్నారు.

తాత్కాలికంగా భారత రాజకీయ రంగ కేంద్రం పూనాలో ఏర్పడింది. త్వరలో, సమాధాన సూచకంగా, సద్భావపూరితమైన ఒక ప్రకటనను గాంధీజీ చేస్తాడని అనుకుంటున్నారు.

జిన్నా కోతిచేష్టలే విడిదలకు కారణం

పంజాబ్ మంత్రిమండలి పట్ల జిన్నా చేసిన కోతి చేష్టలకు ప్రభుత్వం విసిగింది. గాంధీజీని బేషరతుగా విడుదల చేయడానికి ఇదికూడా ఒక కారణం. 'న్యూస్ క్రానికల్' పత్రికకు జిన్నా ఇచ్చిన కడపటి సందేశంలో జైలులోవుండిన గాంధీజీని చూడడానికి రాజగోపాలాచారిగారు వెళ్లడంకూడా తన కిష్టంలేదని సూచించెను.

రాజాజీ గాంధీజీని చూడడముంటే కాంగ్రెసు లేకపోతే సమాధానం కుదురదని గవర్నమెంటు భావించినట్లుగా వుంటుంది గనక అదికూడదని జిన్నాపట్టుపట్టెను. అయిదురాష్ట్రములలో ముస్లిం లీగ్ మంత్రివర్గము లున్నవని చెప్పి, పాకిస్థానీ తన్యాయమని నొక్కివక్కాణించెను. అందుచేత పంజాబ్ ఉదంతంతోబాటు, గాంధీజీ విడుదల జిన్నాకు మందిగుణపాఠమని అంటున్నారు.

శ్రీ వి. డి. సావర్కార్ ప్రకటన

బొంబయి, మే 6:

"ఇక వెళ్లండి, తదితరు లందరినీ ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆశిస్తున్నాను" అని గాంధీజీ విడుదల వార్తపై హిందూ మహాసభాధ్యక్షుడు శ్రీ వి. డి. సావర్కారు ప్రకటించెను. గాంధీజీ వేగం ఆరోగ్యమును పొందునని ఆయన ఆశించెను. విచారణలేక నిర్బంధితులైన వారిని విడిపించవలసైనా విడిపించవలెను. లేదా కేసు పెట్టి విచారించవలెనని ఆయన వాదించెను.

గాంధీజీ విశ్వాసము

1-వ పేజీ తరువాయి

వచ్చిన అనేకమంది మహాత్ముణ్ణి చూడకుండానే వెళ్లిపోవలసి వచ్చింది. గాంధీజీ కార్యదర్శి ప్యారేలాల్ పత్రికా విలేఖరులకు ఇలా తెలియజేశాడు:

"ఎవరికీ ఏవిధమైన ఇంటరవ్యూలూ ఇవ్వరాదని డాక్టర్లు గాంధీజీని కోరారు. అంచేత ఈతాత్కాలికఅసౌకర్యానికి గాంధీజీని మీరు క్షమించాలి. వైద్యులు ఏసలహా ఇస్తే, ఆ సలహాను మహాత్ముడు పాటిస్తూనాడు. ఆయన ఆరోగ్యాన్ని గురించి వైద్యులు భయపడుతున్నారేగాని, గాంధీజీ ధైర్యంగానే వున్నాడు.

భావికార్యక్రమం నిర్ణయంకాలేదు

మహాత్మాగాంధీ భావికార్యక్రమం ఇంకా నిర్ణయం కాలేదని తెలుస్తున్నది. వైద్యనిపుణులు గాంధీజీని సోమవారం నాడు (8-వ తేదీన) పరీక్ష చేయబోతున్నారు. "ఎక్స్‌రేస్టాఖోకూడా తీస్తారు. డాక్టర్ల సలహాను అనుసరించి మహాత్ముని భావికార్యక్రమం నిర్ణయమవుతుంది. పునరారోగ్యాన్ని పొందడానికి ఒక స్థలాన్ని ఏర్పాటు చేసుకునే పూర్వం గాంధీజీ ఒకవారి బొంబాయి వెళ్లివస్తాడని తెలుస్తున్నది.

దేవకరణ్ నాంజీద్వారా వ్యాపారవర్గాల వారు పంపిన శుభసందేశాలకు తన కృతజ్ఞతను తెలియజేస్తూ గాంధీజీ తన ఆరోగ్యం త్వరలో కుదటపడగలదని తాను(గాంధీజీ) విశ్వసిస్తున్నట్లు మహాత్ముడు తెలియచేశాడు. బొంబయివెళ్లి "జూహూ"న్కైమేట్‌లో వుండాలని గాంధీజీ కోరుతున్నాడు.

సందేశముల పరంపర

వివిధప్రాంతాలనుంచీ శుభసందేశపరంపర తుతివార్తలద్వారా వస్తున్నవి.

మహాత్ముని కుమారుడు రామదాస్ గాంధి తండ్రిని చూడడానికి ఇక్కడికి వచ్చాడు. దేవదాస్ గాంధికూడా త్వరలో వస్తాడని తెలుస్తున్నది. కె. ఎం. మున్షీ గారుకూడా ఇక్కడికి వచ్చారు.

మహాత్ముని చూడడానికి "పర్ణకుటి"కి శనివారంనాడు అనేకమంది వచ్చారు. గాంధీజీ ప్రతివారితో ఒక్కొక్కమాట మాట్లాడాడు. తన భావికార్యక్రమాన్ని గురించి ఎవరికీ గాంధీజీ ఏమీ తెలియనివ్వలేదు. సంపూర్ణ నిశ్శబ్దే, మహాత్ముని సత్వరలక్ష్యం. విడుదల చేస్తున్నామని ప్రభుత్వం పంపిన ప్రకటన పట్ల తన వైఖరి ఏమిటో కూడా గాంధీజీ తెలియజేయలేదు. ప్రభుత్వ చర్య తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని మాత్రం తెలియజేశాడు.

పత్రికా ఫైళ్లు

మహాత్ముడు కారాగారంలో తయారు చేసుకున్న వార పత్రికల ఫైళ్లు ఆగాఖాన్ మందిరంనుంచి "పర్ణకుటి"కి పెద్ద పెట్టెలలో వచ్చినవి. మహాత్ముడు దేశపరిస్థితిని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు ఇందువల్ల బోధపడుతున్నది. గాంధీజీ ఉడుకపెట్టిన కూరముక్కలను, పండ్లను సూర్యాస్తమయానికి పూర్వమే తిని, మేకపాలు తాగాడు. బయలుగావుండడంచేత, సాయంకాలపు ప్రార్థన పూర్తికాగానే, విశ్రమించాడు.

పడుకొనబోయే ముందు గాంధీజీ బరువుగావున్నాడో తూచారు.

చేతికర్ర లేకుండానే

చేతికర్రలేకుండానే గాంధి తన గదిలోనుంచి డాబామీదికి వెళ్లగలిగాడు. దాదాపు 400 మంది-యెక్కిన మందిస్త్రీలు మహాత్ముని దర్శనార్థం 'పర్ణకుటి' కోటలోచేరారు. గాంధీజీ డాబామీదికి కొంచెంసేపు వచ్చినప్పుడు డాక్టర్ సుశీలా నాయర్, మీరాబెన్, ఆర్. డి. బిర్లా, థాక్రేసతి, నాగిన్ దాస్‌మాస్టర్, ఇతర మిత్రులు ఆయనతో పాటు వున్నారు. సుశీలా నాయర్ బౌద్ధగేయంతో ప్రార్థన ప్రారంభించింది. భగవద్గీత, కొరాన్లలోని భాగాలుకూడా చదివారు.

గాంధీజీ రెండేరెండు వాక్యాలుమాట్లాడాడు. హరిజనవిధికితమయథాశక్తివిరాళాలు ఇవ్వవలసిందన్న దే ఈ రెండు మాటలలోని సారాంశం. ముందుకూర్చున్న వాళ్లకు మాత్రమే ఈమాటలు వినవచ్చినవి. కార్యదర్శి ప్యారిలాల్ గాంధిజీ మాటలను హిందీలోకి తర్జుమా జేశాడు. డబ్బు బాగా వసూలైంది.

"పర్ణకుటి"లో చేసిన పత్రికా ప్రతినిధులనుచూసిమహాత్ముడు మందహాసంచేశాడు.

('హిందూ' నుంచి)

సర్ రాధాకృష్ణన్ చైనా వెళ్లారు

కలకత్తా, మే 6:

సర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చైనాప్రభుత్వ ఆహ్వానాన్ని అంగీకరించి చైనావెళ్లారు. ఒక నెలరోజులు వారు ఆ దేశంలో గడుపుతారు. చైనాలోని వివిధ విశ్వవిద్యాలయములను, ఇతర వైజ్ఞానిక సంస్థలను వారు సందర్శించి వస్తారు.

"నేను ప్రభుత్వాధికారాన్ని అంగీకరింపను"

బొంబయిలో క్రైస్తవ ప్రచారకుని ఉత్తరవాదం

డిఫెన్సు నిబంధనల క్రింద స్కిన్నర్‌గారికి రు 100 ల జరిమానా

బొంబాయి, మే 6:

అంతర్జాతీయవైబిలు విద్యార్థిసంఘము, వాచ్‌టవర్ బైబిలు సొసైటీల (ఇంగ్లండు) ప్రతినిధియగు ఫ్రాన్సిస్ విడ్విన్‌స్కిన్నరు గారిపై డిఫెన్సు నిబంధనల క్రింద దేబడిన కేసునందు, రాజధాని ప్రధాన మేజస్ట్రేటు ముద్దాయిని సేరస్థుంగిగ నిర్ణయించి రు 100ల జరిమానా విధించిరి.

పై సొసైటీల యాజమాన్యమున ప్రచురించబడుచున్న పుస్తకములు, కరపత్రములు మొదలగు వానియందలి విషయములు, భారతదేశ రక్షణకు, శాంతికి భంగకరమనియు, అందుచే అట్టి రచనలను ఈ దేశమునకు దిగుమతి చేయరాదనియు, ఈ దేశమున పునర్ముద్రణమొనర్చి ప్రకటించి ప్రచారమొనర్పరాదనియు భారత ప్రభుత్వము వారిరిటేవల స్కిన్నరుగారిపై నిషేధపు ఉత్తరువుల జారీచేసిరి. కాని అటుతరువాతిగూడ, స్కిన్నరుగారు రెండు కరపత్రముల ప్రకటించి పంచిపెట్టిరి. అందుచే డిఫెన్సు నిబంధనల నల్లంఘించెనని పోలీసువారు స్కిన్నరుగారిపై కేసుపెట్టిరి.

స్కిన్నరుగా రీకేసులో ఉత్తరవాదమొనర్చుకొనుచు తాను భగవంతునియొక్కయు, ఏసుక్రీస్తుయొక్కయు ఉత్తరువులను శిరసావహించి ప్రచారమొనర్చుచుంటిననియు, తనను నిషేధించి ఆడ్డుకొనుటకు మరేప్రభుత్వపు అధికారమును అంగీకరింపననియు తెలియజేసెను.

మేజస్ట్రేటు ముద్దాయిని సేరస్థునిగ నిర్ణయించి శిక్షవిధించుచు, ముద్దాయి వాదమును విమర్శింపబూనుచోనది వేదాంతపు గొడవలోనికి పోవుననియు, అది అప్రస్తుతమనియు, భారత ప్రభుత్వపు ఉత్తరువు నుల్లంఘించిన విషయము నతడంగీకరించెను గనుక సేరస్థునిగ నిర్ణయించి శిక్షించుచుంటిననియు ప్రకటించెను. అ. ప్రె.

భాగల్పూరు జైలు తిరుగుబాటు కేసు

అప్పీలులో తీర్పు

పాట్నా, మే 6:

భాగల్పూరుజైలు తిరుగుబాటు కేసు అప్పీలునందు బీహారు హైకోర్టులో నేడు న్యాయస్థానం, బీఫూర్ గార్లు తీర్పుచెప్పగా, ముద్దాయిలలో ఒకరిని నిర్దోషిగా వదలివేసిరి. అయిదుగురకు శిక్షలు తగ్గించిరి. మరి అయిదుగురికి క్రిందికోర్టు తీర్పును ఖాయపరచిరి.

ఈ ముద్దాయిలు, 1942 సం. సెప్టెంబరు 1 వ తేదీన భాగల్పూరు సెంట్రలు జైలులో మరి 500 మందితో కలసి అధికారులపై తిరుగుబాటుచేసి, అనేకజోర్జన్యముల గావించిరనియు, జైలు డిప్యూటీ సూపరింటెండెంటును కార్డింగ్ మాస్టరును, ఒక వార్డరును చంపిరనియు పోలీసువారి ఆరోపణ. అపుడు తిరుగుబాటును అణచుటకు పోలీసువారు సుపాకులు ప్రేల్చవలసివచ్చెను. దాని ఫలితముగ 28 మంది చనిపోయిరి.

పోలీసువారి సందర్భమున 46 గురపై మొదట కేసు పెట్టిరి. వీరిలో ముగ్గురకు మరణశిక్ష విధింపబడెను. నల్గురకు యావజ్జీవ శిక్ష మరి కొందరికి 10 సం॥ వరకు కారాగార శిక్షలు విధింపబడెను. ముద్దాయిలలో 11 మంది హైకోర్టుకు అప్పీలు చేసిరి. ఆ అప్పీలులో న్యాయమూర్తులిపుడు తీర్పు చెప్పిరి.

బొంబాయి హార్బరు ప్రమాదం

కారణాల గురించి విచారణ

విచారణనివేదికల ప్రకటించరాదు

న్యూఢిల్లీ, మే 6:

బొంబాయి హార్బరులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాన్ని గురించి విచారణ జరుపుటకు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమిస్తూ భారత ప్రభుత్వంవారు నేడొక ఆర్డినెన్సు ప్రకటించారు. సాక్షులు హాజరుపరచుట మొదలగు విషయాలలో సివిలు క్రిమినలుకోర్టులకుండే అధికారాలన్నీ ఈ విచారణసంఘానికిగూడ వుండును.

కేంద్రప్రభుత్వము వారి అనుమతి లేకుండ, సంఘపు విచారణ వివరాలను ఎవరూ ప్రకటించరాదు. దీని నల్లంఘిస్తే రెండుసంవత్సరము కఠినశిక్ష, జరిమానా నురకావచ్చు. ఆ. ప్రె.

హిటరును కూలద్రోయ వ్యాపారస్తుల ఎత్తుగడ

సంధిషరతులు తయారు జేశారట

లండను, మే 6:

'గొప్ప జర్మను పారిశ్రామికులు హిట్లరును కూలద్రోయుటకు సంసిద్ధులగుచున్నారు. వాషింగుటను చేరిన నమ్మకమైన వార్తలను బట్టి తటస్థదేశము లందలి జర్మను వ్యాపారస్థులు, పారిశ్రామికులు జర్మనీకి అనుకూలమగు సంధిషరతులను సమకూర్చజూచుచున్నారని తెలియుచున్నది. ఇందుకు బదులు వారు జయింపబడిన రాజ్యములన్నిటిని, హిట్లరును సైతము వదలుకొన సిద్ధముగా నున్నారు.' అని వాషింగుటను నందలి బ్రిటిషు యుద్ధసైన్యపు విలేఖరి హెచ్చరికలు హెచ్చిన్నగారు తెలుపుచున్నాడు. ఇంకను అతి డిట్లు వ్రాయుచున్నాడు:—

అమెరికాయందలి ప్రసిద్ధ గ్రంథకర్త ఎమిల్ లడ్విగ్ అభిప్రాయము ననుసరించి యిట్టి వణిక్ శిఖామణులు 2 వేలమందికలరు. జర్మనీలో విప్లవము, అరాజకము తప్పించుటకై వీరు యుద్ధమునకు పూర్వము మిత్రదేశములలోను, తటస్థదేశములలోను తమకు వుండిన మిత్రులతో సంబంధములను పునరుద్ధరించుకొన బ్రయత్నించుచున్నారు. జర్మను పారిశ్రామికులలోను, వ్యాపారస్థులలోను అధిక సంఖ్యాకులు అల్సాస్, లోరేనులతోసహా జర్మనీచే జయింపబడిన దేశములన్నిటిని వదలుకొన నిష్టపడుచున్నారు. హిట్లరు ఓటమికి తాము చేయదగినదంతయు చేయ నాజీ 'హైకమాండు'లో కొందరు యిష్టముగా నున్నారు. బొడాన్గ్లియో చేసినట్లు చేయ యిదివరకే ఒక జర్మను సేనానాయకుని నిర్ణయించుకొనిరని తలపబడుచున్నది. అమెరికాయందలి జర్మను ప్రముఖులు కొందరు సంధి సూచనలను తయారు చేసిరని అమెరికను రేడియో వ్యాఖ్యాత జహోనీసు స్టీలుగారు రాయిగ్రుద్ది చెప్పుచున్నాడు. ఐ. పి. ఎస్.

ఎమెరీ స్థానే సామ్యుయల్ హోర్?

(ప్రత్యేకవిలేఖరి)

లండను, మే 6:

ఇండియా మంత్రిగా ఎమెరీ స్థానే సర్ సామ్యుయల్ హోర్

సిల్కు వేసిన గుడ్డ సంచులలో నాణ్యమైన కాఫీ గింజలు.

నాణ్యము, చౌక రెండూ కలసిన మంచి శాఫీ బిత్తులకు, 3, 7, పౌనలసైజులలో సుందరమైన సంచీలలో పోసి శీలుచేయబడిన, స్టేన్సు, సెలెక్టెడ్ ముదిరి నీలగిరి శాఫీనే వాడండి.

స్టాకిస్టులకు మామూలు కమీషనులను సరళంచేయుటకు కలిగిన అనివార్యమైన నిబంధనలు, అంతరాయములు యింకను వున్నవి. త్వరలో అవకాశం కలుగడంతోనే, మా ఒక రకం శాఫీబిత్తుల 3, 7 పౌను సంచీలను దుకాణాలకు రాశారంగా పంపుతాము. అంతవరకు ఓపికతో వుండగలనినదని మా ఖాతాదారులను కోరుచున్నాము.

ప్రశస్తమైన సెలెక్టెడ్

స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
మానేజింగు ఏజంట్సు,

ది యునైటెడ్ కాఫీసప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజెంట్లు: మెసర్సు విశ్వం బ్రదర్సు, 12 అండ్ 13, బైనాలజారు, మద్రాసు.
బ్రాంచీ యేజంట్లు:—అర్తునం అండ్ కో., కారోనేషన్ గార్డన్ లైన్సు, కిప్పాకులం పోస్టు, తిరువనంతపురం.
కుంభకోణం యేజంటు:—ఎం. అలగప్పిళ్లై, కుళ్కంబైల్ యేజంటు, బైపాస్ స్టేషను హనుమాన్ కోయిల్ రోడ్, కుంభకోణం.
తిరునల్వేలి యేజంటు:—ఎస్. కే. రామనాథన్, జనరల్ మర్చంటు, తిరునల్వేలి.
తిరువేండ్రం యేజంటు:—జి. ఆర్. హరిహరన్, చెంతాటాయి, బాలై, తిరువేండ్రం.
కోయంబత్తూరు డీలు యేజంటు:—ది ప్రొబిజ్ స్టోర్సు, రాజా స్ట్రీట్, కోయంబత్తూరు.
సేలం యేజంట్లు:—మెసర్సు వెంకటేశ్వర అండ్ కో., సేలం టౌన్ బైపాస్ స్టేషనువద్ద, సేలం.
కాశీనాథ యేజంటు:—కరణం హనుమంతరావు, మర్చంటు, యేజంటు, కాశీనాథ.
విజయవాడ యేజంటు:—ఎస్. సిరాజ్. మల్లవరాజు, మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివు, విజయవాడ.
మధుర యేజంట్సు:—స్టేన్సు శాఫీ అండ్ జనరల్ యేజన్సీ, 77, అమ్మన్ సన్నిధి వీధి, మధుర.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. 'దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. యెరుపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

GRIPE-COL

గ్రైపు కాల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వక కాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

పెనుగొండ సాహిత్యసభలు

పెనుగొండ, మే 5:

కళాప్రపూర్ణ శ్రీ విక్రమదేవవర్మ మహారాజావారు మే 2 వ తేదీన శ్రీ వేంకటరామశాస్త్రి ధర్మశాల ప్రవేశోత్సవమును జరిపిరి. మహారాజావారు గణపతిపూజ మీదట, ఏబదిరెండు జతల యెడ్లచే లాగబడిన రథము మీద శ్రీ వేంకటరామశాస్త్రి దంపతుల తైలచిత్రపటము మంగళవాద్యములతో గ్రామవీధుల వెంట ఊరేగింపు చేయబడెను. మహాసభలో కవిసమ్మేళనాలంకారవాగ్మయోద్ధారక శ్రీ శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు తమ పక్షమున నను, తమ సోదరులను శ్రీ నరసింహమూర్తిగారి పక్షమునను స్వాగతపత్రమును శ్రీ మహారాజాగారికి సమర్పించిరి. శ్రీ లక్ష్మయ్యనాయుడుగారి ప్రథమపుత్రుడును, శ్రీ నరసింహమూర్తిగారి దత్తతకుమారుడునగు వేంకటరామశాస్త్రి అకాల ఆకస్మిక మరణమునకు స్మారకచిహ్నముగా నెలకొల్పబడిన యీ ధర్మశాల ప్రారంభోత్సవము జరుపుటకు క్రమయని యెంచక దయతో నంగీకరించి నందులకు మహారాజావారికి కృతజ్ఞతావందనములను సమర్పించిరి. శ్రీ మహారాజావారు వేదమంత్రోచ్చారణ చేయుచు వెండిపీఠమును తెరచి ప్రవేశోత్సవము జరిపిరి.

కీ॥ శే॥ వేంకటరామశాస్త్రి దంపతుల తైలచిత్రమును శ్రీ రామకృష్ణా మిషన్ ప్రచారకులను శ్రీనిశ్రేయసానందస్వాములవారు ఆవిష్కరణముచేయుచూ, ముందు ముందీ ధర్మశాల విద్యార్థులకు బోధనశాలగా యభివృద్ధి కావచ్చునని రి. ఈ తైలచిత్రమును రచించిన శ్రీ కాళే శ్రీరాములు గారి హస్తలాఘవమునకు సంతసించి శ్రీ జయపురాధీశ్వరులు చిత్రకారునకు యోగ్యతాపత్రము పంపంగిరి.

సాహిత్యసభలలో తెలుగుదేశమునందలి పలుప్రదేశములనుండి చాలామంది కవులు వచ్చి పాల్గొనిరి. సాహిత్యసభా ప్రారంభమును సుప్రసిద్ధాంధ్రకవులు కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులువారు చేసిరి. వృద్ధాప్యమువల్లను, దానికి మించిన అనారోగ్యస్థితివల్లను క్రుంగిపోయి యుండుటవలన పంతులుగారు కొలది నిమిషములకాలము మాత్రమే తమ సభా ప్రారంభ ప్రసంగమును చేసి, తమకీగౌరవమును కలుగజేసినందులకు కృతజ్ఞతా వందనములను జెలిపిరి. సభాధ్యక్షతి వహించిన శ్రీ విక్రమదేవవర్మ మహారాజావారు పురాతనాధునాతనవ్యసాహిత్యములను గూర్చియు, ఆంధ్రభాషా పరిణామ స్థితులను గూర్చియు, నవ్యసాహిత్యమున జేరవలసిన వివిధ శాస్త్ర భాషాంతరీకరణములు ముఖ్యమైనవానిని గూర్చియు వివరించిరి. పిమ్మట శ్రీ మహారాజావారు శ్రీ లక్ష్మీ నరసింహంపంతులుగారికి రు 116-0-0 లు పారితోషిక మొసంగి గౌరవించిరి.

కావ్యపఠనము

మరునాడు సభకువచ్చిన కవులవలన కావ్యపఠనము చేయబడెను. శ్రీమత్సౌర్యనారాయణరావు నాయుడుగారు 'మహిజ సుందరి' నామాంతరమగు గులాబిపువ్వు అను కావ్యమునందలి కొన్ని ఘట్టములను, శ్రీ అమ్మగెట్టి లక్ష్మీనాయుడుగారు శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు జమీందారుగారికి కృతియిచ్చిన 'చంద్రగిరి దుర్గము' నుండి కొన్ని భాగములను, శ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు 'పురాలాలు' అను విషాదాంత ఖండకావ్యమును శ్రీ మంచం బుచ్చిలింగప్ప శాస్త్రిగారు 'కవి జీవితములు' అను పద్యములను చదివిరి. 'కవిజీవితములు' అను పద్యములు విద్వత్కవుల వలన మన్నలను బొందినవి. తరువాత అంగకవి, నందివాడ వెంకటరత్నం, బాలా పుల్లయ్యశాస్త్రి, రెంటాలసుబ్రహ్మణ్యంగార్లు ఖండకావ్యములు రచించిన పద్యములను జదివిరి.

సుప్రసిద్ధాంధ్ర చిత్రకారులగు శ్రీ అంకాల వేంకటసుబ్బారావు నాయుడుగారు చిత్రించిన చిత్రపటములు ధర్మశాలయందు ప్రదర్శింపబడినవి. శ్రీశ్రీ జయపుర సంస్థానాధీశ్వరులు వాటిని చిత్తగించి, చిత్రకారుని హస్తనైపుణ్యమును గొనియాడిరి.

పంచాయితీబోర్డు ఇన్ స్పెక్టరు శ్రీ కలిదిండి నరసింహరాజుగారు తాము రచించిన 'ఉదయిని' యను మనోహరమగు ఖండకావ్యమును శ్రీ జవ్వాది నరసింహమూర్తిగారికి శ్రీ జయపురాధీశ్వరుల అగ్రతనక్రింద కృతి నొసంగిరి. 'ఉదయిని' నుండి కొన్ని భాగములను గ్రంథకర్త చదివిరి.

ప్రొఫెసర్ నాగేశ్వరరావుగారు పలువిధములను బుద్ధప్రదర్శనములను జూపి శ్రీ మహారాజావారిని, సభ్యుల నానందింపజేసిరి.

వీలూరు

మే 5: స్థానిక పోలీసువారు భారతరక్షణ నిబంధనల క్రింద మే 4 వ తేదీన శ్రీమతి మాదే రాఘవమ్మను అరెస్టుజేసి జామీనపై విడుదలజేసిరి. మే 9 వ తేదీన కేసు విచారణ.

ఉపాధ్యాయుల సంఘం

ప్రస్తుతము ఆంధ్రరాష్ట్ర టీచర్సు-మేనేజర్లు సంఘము రెండుగా చీలి ఒకటి ఒక పుస్తకాలకంపెనీ వారికిని రెండవది మరో కంపెనీవారికిని లోనై స్వాధీనమునుబొంది పుస్తకములయొక్క మంచి చెడ్డలను చూడకుండా ఆయాకంపెనీల వారి పుస్తకములనే వాడుచు ప్రచారము చేయుచున్నారు.

ఒకేసంఘము వ్యక్తుల స్వలాభముల నిమిత్తం రెండుగా చీలుట శ్రేయస్కరముగాదు. యీ చీలిపోయిన సంఘముల వారు ఒకరిపైనొకరు వ్యక్తిగత దూషణలతో ప్రారంభిద్య ప్రాథమికవిద్య అను పత్రికలలో ప్రకటనలు చేసుకొని మిగిలిన ఉపాధ్యాయసంఘములోను ప్రజాసామాన్యములోను అల్లరిపాలై ఉపాధ్యాయులందరియొక్క గౌరవమునకు న్యూనతకల్గించుచున్నారు. సంఘము బలపర్చుకొని మనయొక్క కష్టములను నివారించుకొనుటకు బదులు పుస్తక కంపెనీలకు దాసులవలె పనిచేయుచూ స్వలాభములు చూచుకొని సంఘబలమును పోగొట్టుకొనుచూ అభివృద్ధి నిరోధకులగుచున్నారు. కాబట్టి యీ సంఘములను బర్కపరచుటకై ప్రయత్నించుచూ విద్యాభివృద్ధికి బాగుగా ఉపకరించునటువంటి పుస్తకములనే వాడుచూ పాఠశాలలయభివృద్ధిపరచి బాలురను ఉత్తమ భావి పౌరులుగా తయారుచేయుటయే ప్రతి ఉపాధ్యాయుని యొక్కయు టీచరు మేనేజరు యొక్కయు కర్తవ్యము. ఈ దుర్మార్గమును అరికట్టుటకై ప్రతి ఉపాధ్యాయుడునూ పూనుకొనవలెను. యీ చీలిపోయిన సంఘముతో యెట్టి సంబంధమును కలిగియుండక నూతనముగా ఉపాధ్యాయసంఘమును ప్రతి తాలూకాలోను పునరుద్ధరించి అభివృద్ధికి తీసుకొని రాగలరని ఆశిస్తున్నాను.

చిగురుపాటి వెంకట్రామయ్య,
బోర్డుటీచరు.

కిసాను సంఘముల జండా

కిసాను సభకు ప్రత్యేక జండా ఉన్నదా? మా ఆంధ్రదేశములోని కొన్ని కిసాను సంఘములు కమ్యూనిష్టు జండానే నేటివరకు ఉపయోగించుచున్నారు. ఆ ప్రకారముగా చేయదగునా అని నేను అఖిలభారత కిసాను సభ అధ్యక్షులు స్వామి సహజానంద సరస్వతిగారికి వ్రాయగా వారు ఈ దిగువ జవాబు పంపిరి. గాన సదరు విషయములు కిసాను సభ సభ్యులెల్లరు తెలుసుకొనగోరెదను.

ఎరుపురంగుగల జండామీద కత్తి, సుత్తి చిహ్నములుగల్గి ఒకమూల నక్షత్రము గుర్తువున్న అది కమ్యూనిష్టు (సోవియట్ రష్యావారి) జండా అగును. నక్షత్రపు గుర్తు లేకుండా ఎరుపురంగు గల్గిన జండా మీద కత్తి, సుత్తి చిహ్నములు మాత్రమే గల్గివున్న అది కిసానుసభ జండా అగును. కమ్యూనిష్టులుగాని, ఇంకెవ్వరుగాని సదరు కిసానుసభ జండా ఉపయోగించిన దాని వల్ల నష్టమేమియు లేదు. కాని నక్షత్రము గుర్తుతో కూడుకున్న సోవియట్ రష్యావారి జండాను మాత్రము ఎవరైనను కిసానుసభలలో ఉపయోగించిన ఆ నక్షత్రము గుర్తు తీసివేయమని వారలకు తెలియపరచమనియు, అట్లు యెవరైనను తీసివేయని యెడల వారలమీద తానుకూడ చర్య గైకొందునని యు వ్రాసియుండిరి.

ముక్తేవి శ్రీ రంగాచార్యులు,
పెదముత్తేవి, 8-5-44

6 వ ఆంధ్రరాష్ట్ర ఇనాం రైతు మహాసభ

ఈ 12 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బెజవాడ గుడివోట భవనము (కమ్మహాస్టలులో) కాట్రగడ్డ నారాయణరావుగారి అధ్యక్షతన క్రింద ఇనాం రైతు మహాసభ జరుపబడును. సదరు సభలో ముఖ్యముగా ఇనాంరైతులకు కలుగుచున్న యిబ్బందులను గురించియు, వాటిని తొలగించుటకు గాను ప్రభుత్వమువారికి పంపు మెమోరాండమును చర్చించుటకు నున్న సదరు రైతు ఉద్యమమునకు లోగడ అయిన ఖర్చును ముందు జరుగబోయెడి కార్యక్రమమునకు అయ్యెడి ఖర్చులనరించిన్ని తదితర విషయములను గురించిన్ని చర్చించబడును గాన ప్రతి సోదర రైతు తప్పక విచ్చేయవలెను.

చలసాని రామచంద్రయ్య,
కన్వీనరు

అమ్మనబ్రోలు బాలసీదు,
త్రెజరరు.

సత్తెనపల్లి

మే 5: కస్తూరిబాయి గాంధినిధి తాలూకా సంఘం మే 4 వ తేదీన డా॥ శ్రీనివాసాచారిగారి అధ్యక్షతనూ పేరమైశ్రీయుత వడ్లమూడి శరభయ్యగారిని అధ్యక్షులుగా, శ్రీ కె. యస్. చౌదరిగారిని ఉపాధ్యక్షులుగా శ్రీ ఆవుల పిచ్చిరెడ్డిగారిని కార్యదర్శిగా ఎన్నుకోవడమైనది.

రామచంద్రపురం తా॥ వర్తక వ్యాపారసంఘం

రామచంద్రపురం తాలూకా వర్తకసంఘ సమావేశం మే 2 వ తేదీన జరిగినది. తాలూకాలోని వివిధ ప్రాంతములనుండి వర్తకులు, వర్తకుల ఏజంట్లు విచ్చేసిరి. నేల్సుటాక్సు అమలుజరుపు విషయములో వ్యాపారస్థులకు సెన్సుదారులను వర్తకులకు ఆక్షేపణీయ నిబంధనలు, ప్రభుత్వమువారు అప్పుడప్పుడు ప్రకటించుచు. ఒ. ఒ. అందరకు సరిగా తెలియనందున సదరు విషయమై వ్యాపారస్థులందరకు తేటతెల్లముగ నట్లు ప్రబోధము చేయునట్లును, ప్రభుత్వమువారు కోరుకీతిని లెఖలు అమలులో పెట్టుటకు సమస్తులకు తోడ్పడులిచ్చుటకు, లెఖలు తనిఖీచేయుటకును చేతనోద్యోగులను సమష్టిమీద నియోగించుకొనుటకున్న, సంఘసభ్యులలో వ్యాపార విషయములో తగు కట్టుబాట్లనరించుకొనుటకు ఈ సంఘ నిర్మాతలయొక్క ముఖ్యోద్దేశము. ఈ సభ శ్రీ నరసింహదేవరపత్యనారాయణగారి అధ్యక్షతన క్రింద జరిగినది. సంఘ నిబంధనలు మహాజన సభవారిచే ఆమోదింపబడెను. 21 సభ్యులతో కార్యనిర్వాహకవర్గ మేర్పరుపబడెను. తాలూకా సంఘ కార్యస్థానము మండపేటలో నుంచుటకు నిర్ణయింపబడెను. ఈ దిగువ సభ్యులు సంఘ ఆఫీసు బేరర్సుగా నియమింపబడిరి.

1. శ్రీ నరశింహదేవర సత్యనారాయణగారు ఆలమూరు (అధ్యక్షులు) 2 ద్వారంపూడి వెంకటరెడ్డిగారు అనపర్తి (ఉపాధ్యక్షులు) 3. వంకసత్యంగారు మండపేట (స్థానిక కార్యదర్శి) 4 ఉప్పెర్ల లక్ష్మీనారాయణగారు ఆలమూరు (సంయుక్త కార్యదర్శి) సకర్రి చింతయ్యగారు కొమరిపాలెం (కోశాధిపతి).

మోరి

స్థానిక నటకుల శ్రీ బాలగంధర్వమండలి రజతోత్సవం శ్రీ కొత్తపల్లి లక్ష్మయ్యగారి అధ్యక్షతన జయప్రదంగా జరిగింది. "కవిచంద్ర" చింతా సూర్యప్రకాశరావుగారిచే రచింపబడిన "సుధీర" యను నూతన సాంఘికనాటకము ప్రదర్శింపబడెను. ప్రదర్శనానంతరం "ఉభయ భాషాప్రవీణ" ఇట్టిక నరసింహమూర్తిగారు నాటకప్రదర్శనమును కొనియాడుచు ఉపన్యసించిరి. నేటి మధ్యాహ్నం నాటకకళాపరిషత్తుతో నగరోత్సవానంతరం పతాకప్రతిష్ఠ జరిగింది. పతాక స్వరూపమును, దాని భావమును విపులముగా శ్రీ లక్ష్మయ్యగారు విశదీకరించారు

ఆంధ్రనాటక కళాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఉయ్యూరు కుమార రాజాగారు శ్రీ మాను (బళ్ళారి) టి. రాఘవాచార్యులు గారు డాక్టరు॥ గోవిందరాజులు సుబ్బారావుగారు, పుచ్చల సత్యంగారు భట్టు కుమారస్వామిగారు మొదలగు ప్రముఖుల ఆశీర్వాదాలు చదువబడినవి.

ఆహ్వానసంఘాధ్యక్షులగు జాన వీరభద్రయ్యగారు సమాజాధ్యక్షులగు 'అభినవ భోజ' కుందెం సత్యనారాయణగార్ల అభివందనములతో సభ ముగింపబడెను. ఒ. వి.

గుడివాడ

శ్రీ రామవిలాస సభ గుడివాడ, సభ్యులు కైకలూరులో రెడ్ క్రాసుసంఘ నిధి సహాయార్థము డిప్యూటీ కలెక్టరు శ్రీ టి. ప్రభాకరరావు నాయుడుగారి యాజమాన్యమున 'భిజీ రాజ్యపతనం' నాటకమును ప్రదర్శించిరి. ప్రభాకరరావు నాయుడుగారు 'భిజీరు' పాత్రను ధరించిన శ్రీ పెయ్యేటి వెంకట్రావుపంతులు బి. ఎ. బి. యల్ గారి నటనా కౌశలమును ప్రశంసించుచు వారికి సువర్ణపతకమును బహూకరించిరి. శ్రీఅట్లూరి ధర్మారావు బి ఏ.బి. యల్. శ్రీ కరెడ్ల నరసింహంపంతులు. బి. ఏ గారు రామవిలాసభవారికి రజత పాత్రమును బహుమతిగ నొసగిరి. సభవారు గుడివాడలో ఏర్పాటుచేసిన అల్పాహారవిందు సందర్భమున శ్రీ కరెడ్ల నరసింహంగారును, డిప్యూటీకలెక్టరుగారును సభవారిని ప్రశంసించుచు, సభ్యులెల్లరు వ్యక్తిగతముగ గాక, సభాగౌరవమునె దృష్టియందుంచుకొని పాటుపడవలెనని కోరిరి. సభాపక్షమున డా॥ గురురాజుగారును, వెంకట్రావుగారును ఉచితరీతిని ప్రత్యుత్తర మొసగిరి.

కృష్ణామండల వీరందూస్తాని ప్రచారక మండలి పక్షమున కొమరవోలు గాంధి ఆశ్రమములో మే 10 నుండి జూను 9 వరకు ప్రచారక శిబిరము నడుపబడుననియు, యీ మండలికి శ్రీ సూరపనేని శ్రీరాములుగారు అధ్యక్షులును, మిక్కిలి నేనిసుబ్బారావు అయినంపూడి గురునాథరావుగారు కార్యదర్శులు అని శ్రీ సూరపనేని సౌబాయ్యగారు తెలుపుచున్నారు.

మే 1: తిరుపతిలో అమ్ముబియ్యము బాసుగాలేదు. మంచిరకం బియ్యం కావలయునని ప్రజలు కోరుచున్నారు.

నిన్నటిదినము తిరుపతి రేషనింగు ఆఫీసరు శ్రీ ఆర్. వెంకటరమణాచార్లు రేషనింగు సలహాసంఘ సభ్యుల సమావేశమును గూర్చి, మంచిరకంబియ్యమును తెప్పించుటను గూర్చి చర్చించిరి.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

రేపల్లె

మే 4: రేపల్లెబార్ మహిళా సంఘం, జిల్లా మహిళా సంఘకార్యదర్శి శ్రీ టి సావిత్రిగారి అధ్యక్షతన మే 4 తే సమావేశమై కొల్లూరు మహిళా వర్కరు ఉప్పల బసవపున్నమ్మగారు చనిపోయినందుకు సానుభూతి తెల్పుచూ, దేశముభక్తుడు అక్కిరాజు రామప్పంతులు గారి అస్తమయమునకు సంతాపము తెలుపుచూ తీర్మానించిరి.

తేలప్రోలు

మే 8: ఈ గ్రామములో శ్రీ వేమన గ్రంథాలయ సభ్యుల సాధారణ సమావేశము శ్రీ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది. అందు 1944-45 సం॥నకు గ్రంథాలయమునకు శ్రీ ఆరుమళ్ల రామ సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీ గుంటక పుల్లారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ భీమవరపు రాజారావుగారు సహాయ కార్యదర్శిగను మరి ఆగ్గురు కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకోబడిరి.

అంతట గ్రంథాలయ ఆయవ్యయపట్టిక, నూతన బడ్జెటు వగైరా తీర్మానములు గావించుటతో సభ ముగిసింది.

1944 వ సం॥నకు గ్రామ రైతు సంఘానికి శ్రీ గుంటక పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగను, ఆళ్ల నారాయణరెడ్డిగారు కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకోబడిరి.

ఉదయగిరి

మే 3:—స్థానిక విద్యాలయమునందు ముప్పదిరెండుసంవత్సరములు ఉపాధ్యాయులుగానుండి విరమించుకొన్న శ్రీ వేదు తాతాచారిగారికి విద్యార్థులు, పురజనులు ఘనమైన వీడ్కోలు సన్మానము జరిపిరి. ఉదయగిరి తహసీలుదారువారు అగ్రాసనాధిపత్యము వహించిరి. అల్పాహారానంతరము సభజరిగెను. ఆచార్యులవారు చేతికర్ర, కప్పు, సాసరులచే బహూకరింపబడిరి. శ్రీ వెంకటరమణయ్య పంతులవారు శ్రీవారి ఉత్కృష్ట గుణములగురించి ముచ్చటించిరి వేరువేరు సన్మానములు జరిగెను. ఆచార్యులవారు విద్యార్థులకు హితబోధచేసిరి. ఒ. వి.

నిడదవోలు

మే 4: ఆగస్టు ఉద్యమ సందర్భములో అరెస్టు గావింపబడిన కాంగ్రెసు జిల్లాబోర్డు సభ్యులు శ్రీ అబ్దుల్ మజీద్ ఖాన్ సాహెబుగారు బళ్ళారి జైలులో ఒక సంవత్సరము ఆరు మాసములు శిక్ష నను భవించి, ఏప్రిల్ 26 వ తేదీని విడుదలై, యిచ్చటికి వచ్చిరి.

గ్రామములో ఈ నెల 6, 7, 8 వ తేదీలలో అమ్మవారి జాతరచేయ పురవాసులు గొప్ప ఏర్పాట్లు చేయుచున్నారు. జాతరచేయుటలో గొప్ప అనుభవముగల వారిని ఇతర గ్రామములనుండి తీసుకొని వచ్చుచున్నారు. ఈ గ్రామంలో యింతకు పూర్వము జాతర జరిగి సమారు 8 సంవత్సరములైనది.

నిడుబ్రోలు

మే 4: గుంటూరు అరండల్ పేటలో ఉపద్రష్ట శ్రీనివాసరావుగారి యింట్లో రు. 10440/-లు నగదు రెండు పెండి కంటములు చోరి జరిగిన సందర్భంలో గుంటూరు పోలీసువారు కండ్రిక అప్పారావు (పోతుమరు) ను అరెస్టుచేసి సబ్ మాజిస్ట్రేటు కోర్టులో చోరి నేరముక్రింద కేసు పెట్టిరి. సబ్ మాజిస్ట్రేటుగారు 6 మాసముల శిక్షకు రు 400/-లు జుల్మానా విధించిరి. అందుమీద డిప్యూటీ కలెక్టరు కోర్టులో అపీలు చేయబడినది. డిప్యూటీ కలెక్టరుగారు 24 రోజులు శిక్షకు రు 200/-లు జుల్మానా శిక్ష ఖాయము చేసి మిగతాశిక్ష జుల్మానా రద్దుచేయుచూ తీర్పుచెప్పిరి.

బెజవాడ

మే 4: ఆంధ్రజిల్లా ఖాదీ సంఘపు శ్రీ చల్లపల్లి రాజాగారిని అధ్యక్షులుగను సి. శివరావుగారు డిస్ట్రిక్టు సంఘపు పాధ్యక్షులుగను ఎ. వి. ఎస్. కె. డి. ప్రసాదరావుగారు ఆనరరీ శ్రేష్ఠటరిగను యం. వి. యస్. శర్మ కె. శ్రీ రామమూర్తిగార్లు సహాయ ఆనరరీ శ్రేష్ఠటరీలుగను మరి పదిమంది కార్యనిర్వాహక సభ్యులుగను ఎన్నుకొనిరి.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానముపేకుంతమానును చీముకారుటకూడ ఆగును. పరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధముచే చేసుకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు. ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, బైనాబజారోడ్డు, మద్రాసు.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వారు దేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరిమైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రాడక్టు. విదేశములనుండి దిగుమతి చేయుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమువదిగా కానున్నదు, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర మీ యిష్టమేమన్ యెమెరీకన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే అమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును సైమానికశాఖవారికి సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

హాబిబ్ బ్యాంకు

గినీ బంగారు దిమ్మలు.

1 నడక్కు బంగారమంత ప్రశస్తమయినవి.
2 ఆభరణాలు చేయటానికి ఇంతేమి నేర్పు నక్కర లేదు.
3 మంచి వన్నెకలవి.
4 సరసమైన వెలగలిగినవి, ఆభరణాలకు అనువైనవి.

HABIB BANK LTD. HB GUINEA GOLD

మూలధనము & డిపాజిట్లు

అనుమతిపొందిన మూలధనము	రు. 2,00,00,000
చందావేయబడిన మూలధనము	రు. 1,00,00,000
చెల్లించిన మూలధనము . . .	రు. 50,00,000
రిజర్వు ఫండు	రు. 2,00,000
31-12-1943 వరకు డిపాజిట్లు	రు. 3,07,74,000

బంగారు వర్తకులందరి వద్ద లభించును

HB 43

అరవింద్

దీర్ఘకాలము మన్నగల నాజూకు వస్త్రములు.

పిల్లలు ★ పోవతులు ★ షర్టింగులు ★ ట్రిల్లు ★ క్రేపులు ★ పాప్లిన్లు ★ డైనాపస్సు ★ లాస్టు ★ దుల్లులు ★ డోరియాలు ★ వాయిల్సు

రకరకాల దుస్తులకు యోగ్యమైన బట్టను తయారుచేయు మిల్లుయొక్క ఈ మార్కుగల వస్త్రములను కొనుడు.

అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాదు
ప్రపంచమంతా వ్యాపారస్థులు. దీలర్లు కలరు

AV. 2

— అ ను భ వ —

హోమోపతి పశువైద్యచింతామణి

ఆంధ్రప్రభ పత్రిక (మదరాసు) యిట్లు వ్రాయుచున్నది:-గ్రామములోని రైతులకు, ఇప్పుడు వారనుసరించే మోటువైద్యము గాక, మరియొక తేలిక, చవుకవైద్య మవసరమై యున్నది. ఎల్లోపతిలోనూ, ఆయుర్వేదమందు కూడా కాల్పుట మొదలైన విధానములు తప్పని సరియైనవి. హోమోపతి పశువు కు కూడ పనిచేయగలదని, నిరూపించుటనే, ఈ దారుణ పశుహింస తప్పును. నారాయణరావుగారు 10 సంవత్సరముల అనుభవము మీద ఈ గ్రంథమును రచించుటచే, దీని ఉపయోగమును గూర్చి శంకింప పనిలేదు. ఈ గ్రంథము వెల రు 4 0-0 లు.

హోమోపతి మెడికల్ హాల్,
కింతాడపోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా

దగ్గు
ఉబ్బసము
ఆయాసము

మొదలగు
అన్ని శ్లేష్మవ్యాధులకు
అన్ని కాలములయందును,
అమోఘముగ పనిచేయును.

"కాశ్మీర్ దగ్గులపొడి"

వెల సీసా 1-కి రు. 2-0-0
అన్నిచోట్ల దొరకును.

సోలు ఏజంట్లు:—
"గిరిజా కంపెనీ,"
రాజమండ్రి.

తృప్తి, ప్రశాంతత



MNK-22.TG.

విద్యార్థి, యువజన కాంగ్రెసుల నిర్మాణం

బెజవాడలో వర్కర్ల సమావేశం నిర్ణయాలు

(ఒక విలేఖరి)

బెజవాడ, మే 4:

ఈనెల 3 తేదీన బెజవాడ రామమోహన లైబ్రరీహాలునందు జరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ వర్కర్ల సమావేశము 25 కేంద్రాలనుంచి మొత్తం 60 మంది ప్రతినిధులున్నూ, 30 ప్రాంతాల నుంచి 78 మంది సానుభూతి పరులున్నూ వచ్చారు.

ఉదయం యిష్టాగోష్ఠి అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం ఆరంభమైనది. సభకు శ్రీ ఈమ్వుగంటి శివమూర్తిగారు రాష్ట్రపతి వహించారు.

అధ్యక్షుని లోలిపలుకుల అనంతరం నాగపూర్‌లో ఏప్రిల్ 29, 30 తేదీలందు జరిగిన అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ వర్కర్ల సమావేశము గురించి శ్రీ చివుకుల వెంకటేశ్వర్లుగారు ముచ్చటించారు.

"యు. పి. బీహారుల విద్యార్థి ఫెడరేషనులలో కమ్యూనిస్టు పుట్టగయినా లేదని అక్కడనూటికి నూరుపాళ్లు విద్యార్థులు జాతీయతకే పక్షపాతి చుచున్నారు. కాశ్మీరు, ఢిల్లీలలో 1942 ఆగస్టు నుంచి విద్యార్థి కాంగ్రెసు విశేషంగా బలపడియా నాడు 90% విద్యార్థులు సమీకరించ బడ్డారు. సర్దార్ పటేలు ఆశీస్సులతో 1940 నుంచి గుజరాత్ రాష్ట్ర విద్యార్థి మండలి ఇతర రాష్ట్రాలు పోటీబడ లేనంతగా బలపడి, విద్యార్థుల నాకర్షించింది.

సరిహద్దు రాష్ట్రంలో గఫూర్ ఖాన్ సాహెబ్ ద్వితీయపుత్రుని నాయకత్వమున విద్యార్థి వుద్యమం జాతీయతకు జీవకర్రగా వుంది. పంజాబ్, బెంగాలులలో జాతీయ విద్యార్థి వుద్యమం అత్యంత బలవత్తరంగా వుంది. బొంబాయి మహారాష్ట్ర తమిళనాడు కేరళ ఆంధ్రరాష్ట్రాలలోనూ నూటికి 80% జాతీయ విద్యార్థులే. వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరు సంఘాలు పనిచేస్తూ భారతదేశ మంతటా 90% విద్యార్థులు జాతీయతకు పట్టుకొమ్మగా వున్నారు. విద్యార్థులవద్ద ఎక్కడా కమ్యూనిస్టు విద్రోహుల పప్పులుడకటం లేదు.

ఇకముందు ఈ సంఘాలన్నీ ఏకమై అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు అనుపేర సుసంఘటితమై విద్యార్థి వుద్యమంలో నూత్న అధ్యాయాన్ని ప్రారంభించారు. "ఇదే నాగపూర్ నిర్ణయం" అని చెప్పారు.

అనంతరం ప్రతినిధులందరు తమ తమ అనుభవాలు జిల్లా పరిస్థితుల నివేదించిన మీదట ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసుకు తాత్కాలిక కమిటీ ఎన్నుకోబడింది.

సంఘకార్యనిర్వహణకుగాను అక్కడికక్కడే రు. 500/- విరాళములు వాగ్దానం చేశారు. సమావేశం 6 గంటలకు ముగిసింది. రాత్రి 8 గంటలకు మళ్లీ సమావేశమయ్యారు. ఇది విద్యార్థి, యువకుల సంయుక్త సమావేశము దీనికి శ్రీ గోపరాజు, రామచంద్రరావుగారు అధ్యక్షత వహించారు. సుమారు 150 మంది సమావేశంలో పాల్గొన్నారు. మాతా కస్తూరిబా, ఆర్. యస్. పండిట్, సేలం విజయరాఘవాచారి మున్నగు నాయకులమరణమునకు సంతాపమును తెల్పిరి.

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ నాయకుడు ఏనుగ రాఘవరెడ్డి జాతీయ యువనాయకులు, వాసిరెడ్డి ముకుంద కృష్ణరాయలు, తాతినేని హనుమంత రాయ్, మల్లికార్జున రావ్‌గారల మరణాలకు చింతిల్లుతూ, వారి కుటుంబాలకు సానుభూతి తెల్పారు.

యువ కాంగ్రెస్ వర్కర్ల సభ

సాయంత్రం 5 గం శ్రీ గోపరాజు రామచంద్రరావుగారి అధ్యక్షతను యువజన కాంగ్రెసు వర్కర్ల సమావేశం ప్రారంభమైంది. 3 కేంద్రాలనుంచి 58 మంది ప్రతినిధులు, 24 ప్రాంతాలనుండి 45 గురు సానుభూతిపరులు హాజరయ్యారు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘఅధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు, కాకుమాను లక్ష్మయ్యగారు, గుర్లపల్లి రామబ్రహ్మంగారు మున్నగువారు ప్రముఖ ప్రేక్షకస్థానములంకరించిరి.

వర్కరులు తమ తమ ప్రాంతాల పరిస్థితులు, స్వానుభవాలు నివేదించిన మీదట రాష్ట్ర యువజన కాంగ్రెసుకు తాత్కాలిక కమిటీ ఎన్నుకోబడింది.

1 రామకుమారవర్మ (కన్వీనర్) 2. వల్లభనేని వీరభద్రరావు 3 సి. అమ్మేశ్వరరావు 4. యన్ యస్. ఆర్. కృష్ణయ్య 5. ఎ. వి. కృష్ణారెడ్డి 6 వి. నిత్యానందం 7. డి. కొండయ్య, 8. వి. వెంకటేశ్వరరావు, 9. పి. రామబ్రహ్మం.

వీరినే ఆయా జిల్లా అగ్రపైజర్లుగా తీర్మానించారు.

సంఘ ప్రణాళిక నిబంధనావళి పదిహేను రోజులలో తయారు చేయాలని సూచించి మరూ, ఈ క్రిందివారిని ఉపసంఘముగా నియమించారు.

రామకుమారవర్మ, అమ్మేశ్వరరావు, బలరామయ్య, బండి తిరుపతియ్య, చి. వెంకటేశ్వర్లు, కె. యల్. నరసింహారావులు. దీ: కి వర్మగారే కన్వీనరు.

కర్నూల్ జిల్లా ఆహార కమిటీ

కర్నూలు, మే 4.

కర్నూలు జిల్లా ఆహార కమిటియొక్క సమావేశము మొన్నటిదినం సాయంత్రం జిల్లాకలెక్టరు ఆఫీసులో జరిగినపుడు సభ్యులలో నొకరగు డాక్టరు యం. జే సామ్యుయల్ యం యల్. ఏ గారు శిరువెళ్ల తాలూకాలో ప్రభుత్వం పరభరా చేయుచున్న బియ్యము, బియ్యము తీసుకొనుటకు కావలసినంత దొరకకపోగా, యిచ్చు బియ్యములోనూ అనేక లోగములకు దారి తీయుచున్నదని తెలుపుకొనిరి.

ఇదిగాక పై తాలూకాలో "ఆదవనాయిలు" పంపకములూ చాల "ఆత్రుత్రిప్రకము"గా నున్నదని పై సభ్యులు తెలుపగా కలెక్టరుగారు రిసర్వ్యూ డివిషనల్ ఆఫీసర్లకు తెలుపుకొనగా వారు సరి చేయుగలరనిరి.

10 ఎకరాలు పరియు దానికిపైబడిన భూములున్నగారు తమ సానుబడిలో ఒక ఇంపీరియల్ మాండు వంతున ధాన్యమును ప్రభుత్వమునకు యివ్వవలయునని చేసిన ప్రభుత్వ ఉత్తరువు సభ్యులకు తెలియచేయబడెను.

పై దానిపై చర్చ జరుగుచుండగా ఒక సభ్యుడు ఒక్కఎకరా భూమిగలవారు కూడా పంటసమయములు ప్రభుత్వమునకు తెలుపునట్లు చేయవలెనని కోరగా పలువురు సభ్యులు యీ సలహా బాగుకలదని తెలిపిరట.

కంభంతాలూకా లింగాపురం గ్రామములో "ఆహార అధికోత్పత్తి" కొరకు ఆ గ్రామ చెరువులో పైరులు పండించిన వారికి యెక్కువ పెనాల్టీలు వేసినందువల్ల ప్రజలు చాల కష్టపడు చున్నారని ఒక సభ్యుడు తెలుపగా యీ విషయము రెవన్యూ డివిషనల్ ఆఫీసరుకు తెలియపంచవలసినదని కలెక్టరుగారు తెలిపిరట.

పత్తికొండ చెరువు క్రింద సుమారు 200 ఎకరాలు తడిభూమియున్నది దీనిని గత సంవత్సరం రైతులు చెరువులో కావలసినంత నీరు ఉన్నప్పటికిన్ని సాగుబడి చేయక ఊరకుండిరట. ప్రస్తుతం యుద్ధ సమయములో "ఆహార అధికోత్పత్తి" కొరకు యెల్లరు కృషిచేయుచుండగా చెరువులో నీరు ఉన్నప్పటికిన్ని సాగుబడి చేయక బీదుగా పదిలినందుకు సదరు భూముల సాంతదార్లపై ప్రభుత్వము దేశరక్షణ నిబంధనల క్రింద కేసు పెట్టనున్నారు. స్థానిక అధికారులు కూడ యీ విషయమై కృషి గావించక నుండినందుకు ప్రభుత్వము నుండి యీ ఉద్యోగస్థులకు హెచ్చరిక యివ్వబడినవట.

అక్రమవ్యాపారానికి శిక్ష

కర్నూలు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారగు శ్రీయుత కే యల్. ప్రకాశరావుగారు ప్రభుత్వ ఆహారనిర్ణయ ఉత్తరవును ఉల్లంఘించిన ఒక కేసులో తీర్పు చెప్పిరి.

నంద్యాల తాలూకా బలపనూరు గ్రామనివాసియగు పెద రామయ్యగారు గత జూలైనెల 18 వ తేదినాడు తన స్వాధీనములో 127 బస్తాల జొన్నలు ఉంచుకొని రేషనుకార్డు లేనివారికి అమ్ముచుండెనని ప్రాసిక్యూషనువారు తెలిపిరి. నంద్యాల తహశీల్దారుగారు సదరు జొన్నలను ప్రభుత్వ అధీనంచేసుకొని దానిని రూ 2409-4-0 విక్రయించిరి.

మేజిస్ట్రేటు సుద్దాయికి రూ 300 జుల్మానా విధించుచు అది చెల్లించని పక్షమున 3 నెలలు కఠినశిక్ష అనుభవింపవలసినదని తీర్పు చెప్పిరి. జుల్మానా యెక్కువగా నున్నందున యేలయు వేయబడిన సొమ్ము అతనికి చ్చునట్లు మేజిస్ట్రేటు ఉత్తరవు చేసిరి.

హిందూమహాసభ కార్యదర్శి

అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి శ్రీ బి. జి. కపర్ది వచ్చిపోయిన విషయ స్థానిక హిందువులందరు చేరి హిందూమహాసభ నొకదానిని స్థాపించు నుద్దేశ్యముతో రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైరి. శ్రీయుత ఏ. వేణుగోపాలరెడ్డి, పాండురంగరావు గార్లు కార్యదర్శిగా యెన్నుకోబడిరట. సభ్యులను చేర్పించుటకు తీవ్ర ప్రయత్నములు చేయుచున్నారని అనేకులు తెలుపుచున్నారు. కపర్ది గారు యీ ఊరికివచ్చినపుడు బహిరంగ సమావేశమునకు ఏర్పాటులో కళారెడ్డి, వెంకటరెడ్డిగారి పేరు ప్రకటింపబడి యుండెను. తన అనుమతిలేనిదీ తన పేరును ప్రకటించివారని ఆయన అందరితోను యిప్పుడు తెలుపుకొనుచున్నాడు.

గొప్పఇంటి వివాహం

మచిలీపట్నం, మే 6:

శ్రీ చల్లపల్లి రాజాగారి సోదరులగు శ్రీ రామకృష్ణప్రసాద్ బహదూర్ బి. ఎ. (ఆనర్స్) బి. యల్. గారికి, రాజాగారి సోదరి పుత్రిక సౌభాగ్యవతి భవానీదేవి నిచ్చి. వివాహము చల్లపల్లిలో రాజాగారి భవనములో నే డుదయం అతివైభవంగా జరిగింది. (స్వ. వి).

స్థానిక వార్తలు

మదరాసు కిట్టెల ధరల మార్పు

ఏప్రిల్ 17 వ తేదీ ప్రకటనద్వారా చేయుచు, ప్రభుత్వాధికారులు మదరాసులో కట్టెల ధరలను యీ దిగువ రీతి నిర్ణయించి : —

1 మర్రి, మామిడి మున్నగు కచ్చా కర్ర చీల్చినది నుండు (రు పా) 0-11-0

2 అకేసియా చెట్లతో సహా నుండు 0-11-6 చీల్చింది.

3 చువుకర్ర, కంచాలు చీల్చింది గు 0-12 6 పుల్లలు 0 9 6, 0-10-6, 0-11-6.

నిల్వర వ్యాపారస్తు లెవ్వరును 8½ అడుగులకు మించిన పాదుకర్రను, 9 అంగుళములకు మించిన చుట్టు కొలతగల కర్ర చీల్చుకుండాను పై ధరలకు మించి విక్రయించరాదని ఉత్తరువు చేయబడెను.

మోటారు నియమాలు

ప్రాతమోటారుల కంట్రోలు ఉత్తరువు 22-4-44 తేదీన అమలునకు వచ్చింది దానిప్రకారం కంట్రోలుకు అనుమతి పొందినవారికే ప్రాతమోటారులు కంట్రోలు ధరకే అమ్మవలెను. టైర్లులు పెట్రోలు గూర్చిన 27-5-43 ఉత్తరువులు యథాప్రకారం అమలునందున్నవి. ఆవుత్తరువు ప్రకారం రాష్ట్రీయ రేషనింగు ఆఫీసరు అనుమతి లేనిదే టైర్లు కొనగూడదు. ఇది వ్యాపారస్తులకు గూడ వర్తించును.

నెలకుపైగా ఎవరికారైన ఉపయోగం లేకుండ ఏ లోపంవల్ల ఉండిపోయినను, పెట్రోలు తీసుకోక పోయినను, పన్ను చెల్లించక పోయినను 21-5-44 తేదీలోగా కంట్రోలరుకి తెలుపవలెను. అని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

చీరాల శిశుపోషణాలయ శంకుస్థాపన

చీరాల, మే 5:

ఈ వూరి రెడ్‌క్రాస్ సొసైటి బ్రాంచి వారి యాజమాన్యమున జరిగిన బహిరంగ సమావేశములో గుంటూరుజిల్లా కలెక్టరుగారి సతీమణి శ్రీమతి లక్ష్మీభాస్కరమ్మగారు మాతా శిశుపోషణాలయమునకు శంకుస్థాపన చేసినది. సమావేశమునకు బంగోలు సబ్ కలెక్టరు శ్రీయుత ఆర్. సి జోషీ ఐ. సి. యస్. గారు అధ్యక్షత వహించిరి. ముందు డెల్యూటీ తహశీల్దారుగారి ఆఫీసులో అందరికి శ్రీయుత ద్రాక్షారం రామయ్యగారు అల్పాహార విందు గావించిరి.

పాలస్తీనా అల్లరులు

జెరూసలం, మే 6: పైనున్ అమ్రమీ అనే 19 సంవత్సరముల విద్యార్థికి 10 సంవత్సరముల కారాగారవాస శిక్షను విధించుమా ఇచటి సైనిక న్యాయస్థానంవారు తీర్పు చెప్పినారు. గత మార్చి 23 రాత్రి సేర్ సిచారణశాలలో బాంబు ప్రేలుడు జరిగి అచటి సహాయ సూపరింటెండెంటు మరణించిన సందర్భంలో ఇతనివద్ద ఒక బాంబు కొంత మందుగుండు సామాను కన్పించెనట. రాయిటర్.

మదరాసు రేడియో

9-5-1944 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 సుందరకాండ. మ॥ 1-40, 3-0 రికార్డులు. 2-30; సా॥ 4-30 వి. గోవిందస్వామి నాయకుడు. 5-30; రా॥ 10 0 జి. చెన్నమ్మ. 6-40 జంత్రసమ్మేళనం. 7-10 హమీద్‌హుసేను. 7-45 తెనుగుగద్య - ఉంగభద్రనీమ (తెలుగు ప్రసంగం) 8-0 కే. వెంకట్రామయ్యర్.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. 7-0 హమీద్‌హుసేన్. 7-10 గ్రామియుంత్రి తెలుగులో ప్రసారం. 9-20 హమీద్ హుసేన్.

10-5-1944 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 ఆర్. రాజగోపాలాచారి (నాగస్వరం) మ॥ 1-0; సా॥ 7-10 వీ. రామమూర్తి అయ్యర్. 1.40, 3-0 రికార్డులు. 2-10 వి. మీనాక్షి. 2-30 టి. వి. సుందరరాజన్. రా॥ 7-45 భారతీయ నవ్యవైదన్యసుపారిశ్రామిక విజ్ఞానము (తెలుగు ప్రసంగం) 8-0 లీలా సరోజిని. 9-45 అమెరికానుండి ప్రసారం. 10-0 కే. ఆర్. గణపతి (మురళి)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 ధర్మపోలవరం. పున్నయ్యశాస్త్రి హరికథ. 7-10 గ్రామీయుంత్రి తెలుగులో ప్రసారం

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 6—

న్యూయార్కు ప్రత్తి: మే 21.14/21.16 జూలై 20-58/20-58 ఆక్టోబరు 19-96 19 98 డిసెంబరు 19-70/19-70 జనవరి 19 62/19 62 మార్చి 19 48 / 19-48 మిడ్లింగ్ హాజరు 21-55

జూలై	(గరిష్టధర)	20-61
	(కనిష్టధర)	20-57

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం		20-60
నిన్న	,,	20-57
నేటి ముగింపు వెం		20 58
నిన్న	,,	20 59

అరువుకవులు కార్యక్రమం

కాంగ్రెస్‌కు రూజ్‌వెల్ట్ విజ్ఞప్తి

వాషింగటను, మే 6:

గడచిన నెల్లు అమ్మకములు నేడు అమెరికను కాంగ్రెసుకు, 1945 ఆర్థిక సంవత్సరములో అరువు కవులు కార్యక్రమమును సాగించుటకు ఇంకా అదనముగ 34,000,000 వేల డాలరుల వినియోగించుటకు అంగీకరించవలసినదని కోరుచూ ఒక విజ్ఞప్తి చేసెను. విమానములు, బాంబులు, సరంజాములు, తదితర యుద్ధానంతర పరికరములు, మిత్రరాజ్యాలకు ఆహారపదార్థములు, అమెరికను సైనికుల అవసరములకు సరిపోవునట్లుగా తయారుచేయుటకే ఈ అదనపు సొమ్మును కోరుచున్నాడు.

ద. ఆఫ్రికా భారత సమస్య

యుద్ధము పూర్తియగువరకు కట్టిపెట్టవలెను సూచన

డర్బన్, మే 6:

'భారత సమస్యకు సంబంధించిన చర్చల నన్నిటిని యుద్ధము పూర్తియగువరకు ఆపియుంచవలెను.' అని 'పౌరసంఘము' యొక్క బాటి, రెండవవార్డుల సభ్యులు దేశాంగమంత్రి క్లార్కు పన్ గారికి వ్రాసిన లేఖలో సూచించుచున్నారు.

లేఖలో ఈ క్రింది విధముగా కలదు:—

అనేక వేలమంది పౌరులు సైనికులుగా వెళ్లిరి. ఇందు విషయమై వారి యభిప్రాయము కనగొన వీలులేదు. ఇంతమంది దేశములోలేని సమయమున ద ఆఫ్రికా జాతిలో సమ్మిళితము కావాలని ఆసియా ఖండ వాసులను దక్షిణాఫ్రికా జాతిలో చేరు నుద్దేశ్యముతో బహు స్వల్పసంఖ్యాకులగు భారతీయులు జాగ్రత్తగా ఒక స్థానను తయారుచేసి దాని నంగీకరింపజేయుటకు ప్రచారము చేయుచున్నారు. రాయిటర్.

కొత్తబాంకింగుచట్టం

భారతప్రభుత్వానికి రిజర్వుబ్యాంకు సూచనలు

న్యూఢిల్లీ, మే 6:

రిజర్వుబ్యాంకు కేంద్రపరిపాలకసంఘం వచ్చేవారం బొంబాయిలో సమావేశమగుతుంది. అప్పుడు అంతర్జాతీయక రెన్సీ ప్రణాళికచర్చకువస్తుంది.

రిజర్వుబ్యాంకువారు గత సమావేశంలో బ్యాంకింగు బిల్లును పరిశీలించారు. వీరు, ఇతరుల విమర్శలనుగూడ సమాలోచనయొనర్చి, తమ సిఫారసులను భారతప్రభుత్వంవారికి అందజేశారని తెలుస్తున్నది. ప్రభుత్వంవారి చట్టాన్ని భారతశాసనసభలో ప్రవేశపెట్టుటకు పూర్వం, ప్రజాభిప్రాయార్థం ప్రకటించెదరని అనుకుంటున్నారు. (స్వ. వి)

సంగ్రహ వార్తలు

డాక్టరు బి. సి. రాయిగారు, ప్రజారోగ్య విచారణ సంఘసభ్యులు కరాచీ నుండి సుమారుమీరుగా లాహోరునకు బయలుదేరి వెళ్లిరి. మలబారులో ఆహారపదార్థాల సప్లయి ఇబ్బందిగనే యున్నదనియు, కాని అంతగ నాందోళన పడ నవసరము లేదనియు వీరు నుడివిరి. గత నాల్గు నెలలలో కావలసిన 13 వేల టన్నుల ధాన్యం సకాలంలో అందలేదు. ఇపు డది అంతా చేరినది.

బొంబాయి రాష్ట్రమునందలి పట్టణములన్నిటిలోనూ, ఆహారధాన్యములకు రేషనింగును ప్రారంభించుటకు, ఏర్పాటులు పూర్తియగుచున్నవి. 15 వేల జనాభాకు పైగాగల పట్టణములలో మొదట ప్రారంభింపబడును. పిమ్మట క్రమేపి 10 వేల జనాభాగల పట్టణములకు గూడ వర్తింపజేయబడును.

నాగపూరు పురపాలక సంఘపు ఆఫీసులో నిన్నరాత్రి యెవరో, ఇనుప పెట్టెను బద్దలుకొట్టి రు. 10 వేల నగదును యెత్తుకొనిపోయిరి.

ఎర్లాండ్ వ్యాపారసంస్థలు

వాషింగటను, మే 6: అమెరికాజాలతో సంబంధంగల వ్యాపార సంస్థల పట్టికలో, అమెరికాలోని 88 బహుళ వాణిజ్య సంఘములను చేర్చినట్లు స్టేటు కార్యదర్శి కార్డెల్ హాల్‌గారు ప్రకటించుచున్నారు. రాయిటర్.

మీ బిడ్డకు లివర్, స్లీన్ (బల్ల) వ్యాధి యున్నచో

తదితర వైద్యశాస్త్రపు మందులు విరుపయోగముగయుండిన నమయమందు, యీ అద్భుతయోగపు లివర్, స్లీను వ్యాధిని జయించ అద్భుతరీతిని వినియోగపడుచున్నదని ఒక అద్భుతరీతిని, జమ్మి వెంకటరమణయ్యగారిచే కనిపెట్టబడిన, యీ అద్భుతరసాయనము గత 30 సంవత్సరములలో, వేలాది వ్యాధిగ్రస్త శిశువులను రక్షించి, భారతదేశ మందంతటనున్న ప్రసిద్ధ వైద్యులచే మిక్కిలి కొనియాడబడినది.

జమ్మిగారి
లివర్ క్యూర్
వాడుడు

అన్ని చోట్ల అమ్మబడును.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్
సైదాపేట, మద్రాసు
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగళూరు, రాజమండ్రి, లాహోర్, విజయనగరం



ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన నపుంసకత్వానికు 8 డా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:- అతిధాతువు, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- సమస్త మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- సమస్తశిరోవ్యాధులకు 4 ఔ॥ రు. 1

మాదీఫలరసాయనం:- సమస్త పైత్యవ్యాధులకు 4 ఔ॥ రు. 1

పై మందులు అందరికిని విరివిగా సప్లయిచేయబడును మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M. S. M. Ry.)

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్.
వాడాల, బొంబాయి 15.
సేల్సుడిపో: 21, సేకర్ స్ట్రీట్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T., Madras.